సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

ఆదివారం | 14 డిసెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 54
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం బహుళ పక్షం దశమి రా.8.34, హస్త ఉ.10.59, వర్జ్యం రా.6.37 నుంచి 9.21 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.53 నుంచి 4.37 వరకు

మారువేషంలో

## మచాడో

రహస్యంగా వెనెజువెలా నుంచి నార్వేకు!


6 లో

పని చేయకుండానే ప్రధాని

## కావాలనుకుంటున్నారు

రాహుల్‌పై పంజాబ్ సీఎం విమర్శ


6 లో

ఇదేనా

## మీ ప్రజా పాలన..?


7 లో



మెస్సీ జట్టుపై

# రేవంత్ జట్టు విజయం

- సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరపున ఆడిన సిఎం
- 3-0 గోల్స్‌తో సింగరేణి జట్టు విజయం
- అభిమానులతో కిటకిటలాడిన స్టేడియం
- గోట్ ఇండియా టూర్‌లో భాగంగా హైదరాబాద్ వచ్చిన మెస్సీ
- ప్రజలను కలవడం సంతోషంగా -ంది: మెస్సి

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి ఃగోట్ టూర్ ఆఫ్ ఇండియా కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మాంచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖంమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్c ఫ్రెండ్లీ మాంచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరపున మైదఃనంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మాంచ్ టైమ్‌లో చివరి 5 cమిషారేవంత్‌రెడ్డి మెస్సితో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. మాంచ్ పూర్తయిన తర్వాత మెస్సి ఆల్ టైమ్ గ్రేటెస్ట్ అయిన పెనాల్టీ షూట్ అవుట్ చేశారు.



తిరువనంతపురం కార్పొరేషన్‌పై

# కాషాయ జెండా

- అనూహ్యంగా ఎన్‌డిఏ పార్టీల విజయం
- కేరళలో వామపక్ష పార్టీలకు ఎదురుదెబ్బ
- 45 ఏళ్ల తరువాత తిరువనంతపురంలో ఓటమి
- ఇది కేరళ రాజకీయాల్లో కీలక మపన్న మోడీ

: కేరళలోని తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఎన్‌డీఏ విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం కీలక వ్యాఖ్యచేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒకా కీలక మప్ప అని అభివర్ణించారు. ఈ అద్భుత విజయాన్ని సాధించినందుకు ఆయన కేరళ బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతతెలిపారు. బీజేపీ కార్యకర్తలే పార్టీకి బలం అని, వారందరి పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు. నిధన్య వాదాతిరువనంతపురం. ఈ కార్పొరేషన్‌లో బీజేపీ, ఎన్‌డీఏలకు లభించిన తీర్పు కేరళ రాజకీయాల్లో కీలక మపు.


6 లో

పేరు మార్చితే ఖర్చు తప్ప

## ఏం లాభం?

ప్రియాంక గాంధీ



ఉపాధి హామీ పథకం పేరు మార్చడం వల్ల ప్రజలకు చేకూరే పయోజనమేంటని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చడం వల్ల డబ్బులు ఖర్చు తప్ప మరే ఉపయోగం లేదని విమర్శించారు.

రష్యా-ఉక్రెయిన్ పోరు ముదిరితే

# మూడో ప్రపంచ యుద్ధమే

- రెండు దేశాల మధ్య శాంతి స్థాపన కోసం ప్రయత్నిస్తున్నామన్న ట్రంప్
- క్రిస్మస్‌కు ముందు ఒప్పందం కావాలన్న ట్రంప్?
- డొనెత్స్క్ నుంచి వెనక్కి వెళ్లాలని అమెరికా ఒత్తిడి?
- ప్రపంచ శాంతికి పెరుగుతున్న ఆందోళన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా- ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులపై మరోసారి స్పందించారు. యుద్ధం ఇంకా కొనసాగితే ప్రపంచ స్థాయి ఘర్షణలకు దారితీయవచ్చని హెచ్చరించారు. ఇలాంటి సంగతుచివరికి మూడో ప్రపంచ యుద్ధాలకు దారి తీస్తాయని, ఇది ఎవరూ కోరుకోని పరిణామని ట్రంప్ స్పష్టం చేశారు.వైట్ హౌస్‌లో ఒక కీలక నిర్ణయం ప్రకటించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ట్రంప్, గత నెలలోనే 25వేల మంది, అందులో ఎక్కువ మంది సైనికులే మరణించిన విషయాన్ని వెల్లడించారు.


6 లో



ఒకేరోజు 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపన

# చరిత్రలో సువర్ణ అధ్యాయం

- విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ
- కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ నేతల పిచ్చి ప్రేలాపన
- విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

# 3విడతల్లో ఏం చేద్దాం?




- పల్లెల్లో గెలుపు కోసం ప్రధానపార్టీల వ్యూహరచన
- రాబోయే ఎన్నికలకు ఈ గెలుపే కొండంత బలం
- అనుకూల, ప్రతికూల ఫలాలపై చర్చచేస్తున్న పార్టీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

విద్యారంగంలో

# సమూల మార్పులు

- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు
- రాష్ట్ర రెవెన్యూ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ాలానుగుణంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో సమూలమైన, విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాగా విద్యారంగాన్ని అత్యున్నత ప్రాధాన్యత అంశంగా గుర్తించి, నివిద్యార్థులకు నాణ్యమైన విద్య అనే లక్ష్యంతో ప్రభుత్వంప చారిత్రాత్మక నిర్ణయా తీసుకుందని మంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ఉపాధ్యాయుల భర్తీ, డిజిటల్ లెర్నింగ్, స్కిల్ ఎడ్యుకేషన్ వరకు విద్యారంగంలోని ప్రతి దశలో సమగ్ర మార్పు తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు.


2 లో

రెవెన్యూ సంస్కరణల పేరిట

# జగన్ భూ కుంభకోణం

- 22ఏ జాబితాలో రైతుల భూములను చేర్చి ఇబ్బందులకు గురి చేశారు
- భూ దోపిడీకి చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం
- ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల భూములకు రక్షణ కల్పించాం
- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం మంత్రి అనగాని సత్యప్రసాద్

జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజల భూములకు పూర్తిగా భద్రతే లేకుండా పోయింది. భూ రికార్డులను తారుమారు చేసి వేల ఎకరాల రైతుల భూములను కబ్జా చేశారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితాలో చేర్చి లావాదేవీలను అడ్డుకున్నారు. భూమి ఉన్న రైతే తన భూమిని అమ్మలేని, కొనలేని, అభివృద్ధి చేయలేని దుస్థితిని వైసీపీ ప్రభుత్వం సృష్టించింది. ఒకవైపు ఇడుపులపాయలో అసైన్డ్ భూములను కబ్జా చేస్తూనే మరోవైపు తాడేపల్లిలో బలహీన వర్గాలకు చెందిన భూములను లాక్కున్న పెత్తందారుడిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడు.


2 లో






# మెస్సీ జట్టుపై రేవంత్ జట్టు విజయం

● సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరపున ఆడిన సిఎం ● 3-0 గోల్స్‌తో సింగరేణి జట్టు విజయం ● అభిమానులతో కిటకిటలాడిన స్టేడియం ● గోట్ ఇండియా టూర్‌లో భాగంగా హైదరాబాద్ వచ్చిన మెస్సీ



హైదరాబాద్: అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి ాగోట్ టూర్ ఆఫ్ ఇండియ్ణా కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరపున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ టైమ్‌లో చివరి 5 నిమిషారేవంత్‌రెడ్డి మెస్సితో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత మెస్సి ఆల్ టైమ్ గ్రేటెస్ట్ అయిన పెనాల్టీ షూట్ అవుట్ చేశారు.మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోదిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.మెస్సి ఉప్పఅభిమానులను సొంతం చేసుకున్న ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సికి హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. హైదరాబాద్ రావడంతో అభిమానుఉ్రూతూగారు. అర్జెంటీనా దిగ్గజాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ఉప్పల్ స్టేడియానికి అభిమానుభారీగా తరలివచ్చారు. మెస్సి మెస్సి అనే నినాదాలతో ఉప్పల్ మైదానం మారుమోగింది.సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మెస్సి బృందానికి ఘనస్వాగతం లభించింది.క్రీడాభిమానుపురు కాంగ్రెస్ నేతఅయనకు అడుగడున స్వాగతం పలికారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాభిమానుబ్యానర్లు పట్టుకొని ఫుట్ బాల్ దిగ్గజానికి స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా మెస్సి బృందం ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లింది. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెస్సికి స్వాగతం పలికారు. అతనితో పాటు 200 మందితో కూడిన జంబో సిబ్బంది ఉంటుంది. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పించింది. . తొత ఫలక్‌నుమా ప్యాలెస్లో 100 మందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గన్నారు. . ఇందుకు ఒక్కొక్కరు రూ.10 లక్షవెచ్చించి మెస్సి అభిమానుటికెట్లు బుక్ చేసుకోవటం విశేషం. వీటిని మెస్సి ఇండియా ఈవెంట్లు చూస్తున్న టీమ్ పర్యవేక్షించింది. ఫలక్‌నుమా ప్యాలెస్ నుంచి సాయంత్రం 6.30 గంటలకు మెస్సి ఉప్పల్ స్టేడియం చేరుకున్నారు. అనంతరం ఫలక్ నుమా ప్యాలెస్‌లో 100 మందితో ఏర్పాటు చేసినా మీట్ అండ్ గ్రీట్





కార్యక్రమంలో మెస్సి పాల్గన్నారు. ఇందుకు ఒక్కొక్కరు పది లక్షల వెచ్చించి మెస్సి అభిమానుటికెట్లు బుక్ చేసుకున్నారు.అనంతరం తర్వాత ఫలక్‌నుమా ప్యాలెస్ నుంచి మెస్సి ఉప్పల్ స్టేడియానికి చేరుకున్నారు. తొత 30 మంది చిన్నారులకు మెస్సి ఫుట్‌బాల్‌ట్రైనింగ్ ఇచ్చారు. అనంతరం అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి ాగోట్ టూర్ ఆఫ్ ఇండియ్ణా కొనసాగింది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, సీఎం రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగిందిల్ స్టేడియానికి రాకముందు అక్కడ ఏర్పాటు చేసిన లేజర్ షో అలరించింది. రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ ఈవెంట్, సింగర్ మంగ్లి బృందం పాటప్రేక్షకులను ఉర్రూతూగించాయి.

**ప్రజలను కలవడం సంతోషంగా ఉంది: మెస్సి**

ఉప్పల్ మైదానంలో శనివారం జరిగిన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో.. మెస్సి జట్టుపై 3–0 గోల్స్‌తో సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం సాధించింది. విన్నర్, రన్నరప్ జట్లకు మెస్సి, సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ.. ట్రోఫీఅందించారు. ఈ సందర్భంగా మెస్సి మాట్లాడుతూ.. హైదరాబాద్ వచ్చి తెగు ప్రజలను కలవడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి ప్రజచూపించిన అభిమానం తనకు ఎంతో శక్తినిచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాతెలిపారు.

## ఫీజు బకాయిలను విడుదల చేయండి

**ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాలేజీలకు చెల్లించాల్సిన 10 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాచేపడతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. పదివేల కోట్ల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 17వతేదీన ఖమ్మం నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ)విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త 250 కిలోమీటర్ల మహా పాదయాత్ర శనివారం హైదరాబాద్ చేరుకుంది.ఈ సందర్భంగా రాకేష్ దత్త,ఆయన బృందాన్ని కేటీఆర్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యువద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖుఅభినందించారు. కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వేల కోట్లు నిధుఖర్చు చేసి సమ్మిట్స్,అందాల పోటీనిర్వహిస్తున్నది తప్ప విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిమాత్రం చెల్లించడం లేదని మండిపడ్డారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాలేజీ యజమాన్యాలను ప్రభుత్వం బెదిరింపులకు గురి చేస్తూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తుండడం శోచనీయమన్నారు. గ్రేస్ మార్కుకలపాలంటే యజమాన్యా విద్యార్థులను ఫీజుకట్టాలని ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రువిద్యార్థుల భవిష్యత్తు కోసం భూముఅమ్ముకొని ఫీజుకడుతుంటే ప్రభుత్వామాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హూర్లు హామీ ఇచ్చిన మేరకు ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని ఎంపీ వద్దిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ ఎక్కే విధంగా డ్రోన్లు వద్దు.. విద్యార్థులకు టాయిలెట్లు, మౌలిక వసతుకల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విద్యార్థుఫీజుచెల్లించలేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు బకాయిల చెల్లింపునకై ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు 20 రోజులపాటు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల ఫీజుల బకాయిలను చెల్లించకుంటే నిరాహార దీక్షచేపడతామని ఎంపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా పాదయాత్ర లో ఖమ్మం నుంచి రాకేష్ దత్తాతో పాటు పాల్గన్న విద్యార్థి నాయకుగోనె శ్రీ శ్రీ , ముదిగొండ పవన్ , వాజెడ్ల అనిల్, కల్యాణ్ నేత , పెండెం.జయంత్ యాదవ్ , విమల్ , బావని యోగేందర్, శ్రీను ,అజయ్ చౌదరి , దొంతరవేణి అరవింద్ , బద్దుల శివ , ఏ.చందు , ఎం.ఆదిత్య యాదవ్ , లావుద్య రాహుల్ సతీష్ , సాయి యాదవ్ సతీష్ తదితరుఉన్నారు.

# విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం

● సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు
● రాష్ట్ర రెవెన్యూ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాలానుగుణంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో సమూలమైన, విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఠ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాగా విద్యారంగాన్ని అత్యున్నత ప్రాధాన్యత అంశంగా గుర్తించి, నివిద్యార్థులకు నాణ్యమైన విద్యఙ అనే లక్ష్యంతో ప్రభుత్వంప చారిత్రాత్మక నిర్ణయా తీసుకుందని మంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ఉపాధ్యాయుల భర్తీ, డిజిటల్ లెర్నింగ్, స్కిల్ ఎడ్యుకేషన్ వరకు విద్యారంగంలోని ప్రతి దశలో సమగ్ర మార్పు తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. బ్రెయిన్ ఫీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో నిర్వహించిన ఈటీ టెక్ ఎక్స్ 6వ ఎడిషన్ కార్యక్రమానికి శనివారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో వేగంగా మారుతున్న విద్యా ప్రపంచంలో ఈటీ టెక్ ఎక్స్ వంటి వేదిక అత్యంత అవసరమని, టెక్నాలజీ విద్య కలిసి భవిష్యత్తును ఎలా నిర్మించాలి అనే అంశంపై ఆలోచించేందుకు, చర్చించేందుకు ఇవి దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారుఙ్ణా కుల, మత భేదాలకు అతీతంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరూ ఒకే క్యాంపస్‌లో అన్ని సౌకర్యాలతో కలిసి చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు. రాష్ట్రంలోని 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.21,000 కోట్ల పెట్టుబడి. ప్రతి పాఠశాలను 25 ఎకరాల విశాల ప్రాంగణంలో, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో, 2024 డీఎస్సీ ద్వారా పది వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగింద్ణి అని మంత్రి తెలిపారు. 2024 సెప్టెంబర్ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అమ చేస్తున్నామని, దీనికోసం ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.140 కోట్ల వ్యయాన్ని భరిస్తోందని మంత్రి వెల్లడించారు. లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.642 కోట్ల వ్యయంతో 59 వేల మౌలిక సదుపాయాల పను పూర్తి. పాఠశాలల పరిశుభ్రత, తరగతి గదుల మరమ్మతు, నిర్వహణ బాధ్యతలను ఏఏపీసీలకు అప్పగిస్తూ సుమారు రూ.146 కోట్ల నిధు కేటాయింపు. యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశా కల్పించేందుకు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ యూనివర్సిటీ ఈ సంవత్సరంనుంచే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ప్రారంభించనుందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి యువతకు తక్షణ ఉపాధి కల్పించడమే లక్ష్యమని అన్నారు. అదే విధంగా, యువత పరిశ్రమలకు తగిన నైపుణ్యా నేర్చుకునేలా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా తెలంగాణ ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఈ లక్ష్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది చారిత్రాత్మక ముందడుగు అని పేర్కొన్నారు. అన్ని చర్యలతో విద్యార్థులకు విస్తృత అవకాశా లభిస్తాయని, యువతకు ఉపాధి అవకాశా బలపడతాయని, రాష్ట్రంలో వృత్తి ఆధారిత విద్యకు బలమైన పునాది పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## తాడేపల్లి పెద్ద డైరెక్షన్లోనే పరకామణి కుంభకోణం

● జగన్ అన్నట్లు చిన్న కేసు కాదు - చాలా చాలా పెద్ద కేసు
● ఆనాటి పెద్దపోలీసు అధికారు జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేశారు
● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యువర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పరకామణి కేసు గురించి వార్తరాసిన మీడియా ప్రతినిధులపై 2023 జూన్ 2వ తేదీన కేసు పెట్టి గన్ తో పోలీసుఎందుకు బెదిరించారో అప్పటి ఎస్పీ వివరణ ఇవ్వాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యువర్ల రామయ్య డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కేసు గురించి వార్తరాసిన జర్నలిస్టులకు పక్క ప్రణాళిక ప్రకారం యూపీఐ ద్వారా డబ్బుపంపి.. నిమిషాల వ్యవధిలోనే వారిపై కేసుబనాయించారని మండిపడ్డారు. ఈ సందర్భంగా 2023వ సంవత్సరంలో చోటు చేసుకున్న పరిమాణా, జర్నలిస్టుల ఫోన్ కాల్స్ బెదిరింపుతదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ని 2023 జూన్ 30న ఓ టీవీ ఛానెల్ పరకామణి కేసు వివరా.. నిందితుడు రవి కుమార్ ఆస్తుల వివరాగురించి వీడియో విడుదల చేశారు. ఆ ప్రోమో విడుదల తరువాత జర్నలిస్టులకు బెదిరింపుమొదలయ్యాయి. జర్నలిస్టునిందితులకు తలగ్గక పోవడంతో జూలై 02న 10.35గంటలకు ఓ జర్నలిస్టు అకౌంట్ కు గూగుల్ పే ద్వారా రూ.10వేపంపించారు. ఆ తరువాత ఐదు నిమిషాల వ్యవధిలోనే 10.40 గంటలకు వారిపై ఎఫ్. ఐ. ఆర్. నెం. 90/2023 నమోదు చేశారు. తిరుమల టూ టౌన్ లో ఐపీసీ 384,506 తీ/ష 34 ప్రకారం కేసుపెట్టారు.ు ఈ కేసు పక్క ప్లాన్ ప్రకారం జరిగిందన్నారు. నిందితుజర్నలిస్టులపై అక్రమ కేసు బనాయించి బెదిరించాలని చూశారని మండిపడ్డారు. అప్పటి సీఐగా పని చేసిన చంద్ర శేఖర్ కూడా ఇందులో భాగమన్నారు. గన్ తో బెదిరించి పరకామణి కేసు వివరా, వీడియోతీసుకోవాలని చూశారన్నారు. ఆనాడు ఎస్పీగా పని చేసిన వ్యక్తి కూడా ఒత్తిడి తెచ్చినట్లు త్తుందన్నారు. ఆనాడు పోలీసులపై ఒత్తిడి చేసిన పెద్దఎవరో చెప్పాలన్నారు. సీఎం కార్యాలయం నుంచి ఎవరు ఒత్తిడి చేశారో వెంటనే చెప్పాలన్నారు. ధనుంజయ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి లాంటి పెద్ద మనుషుఒత్తిడి తీసుకొచ్చారా ? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై సీఐ ఎందుకు తుపాకీ పెట్టి బెదిరించారో చెప్పాలన్నారు. జర్నలిస్టుల ఫోన్ తీసుకొని వారి కెమెరాలను ఎందుకు ధ్వంసం చేశారో చెప్పాలన్నారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చిన ఆనాటి పెద్దఎవరో విచారించాలని కోరారు. వ్యవస్థలన్నీ ముద్దాయి తరపునే అండగా నిలిచాయని మండిపడ్డారు.ని జర్నలిస్టులకు 41ఏ నోటీసు ఎందుకు ఇచ్చారు. అందరిని ఎందుకు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వారిని గన్ పెట్టి ఎందుకు బెదిరించారు.ు అనే ప్రశ్నలపై వివరణ ఇవ్వాలని అప్పటి ఎస్పీని కోరారు. పరకామణి కేసులో ఈ అంశం కూడా పరిగణలోకి తీసుకొని దర్యాప్తు చేయాలని సూచించారు. రవి కుమార్ కు ఈ ఆస్తులలో చెన్నైలోని పాండి బజార్లో పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్ ఉన్నదా లేదా అనేది, అతని బినామీల ఆస్తులపై విచారణ అధికారుదర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

# రబీకి సరిపడా యూరియా సరఫరా

● పోర్టుల వద్ద యూరియా హ్యాండ్లింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వండి ● కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రబీ సాగు సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో జనవరి మరియు ఫిబ్రవరి నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఆ సమయంలో రైతులకు సరిపడా ఎరువుల సరఫరా చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చర్యచేపడుతున్నారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, డిమాండ్‌ను తట్టుకునేలా బఫర్ నిల్వలను అందుబాటులో ఉంచడానికి, కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఎరువులలో అక్టోబర్ నుండి డిసెంబర్ నెల వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున యూరియాను అందించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు మంత్రి గారు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, ఈ నిల్వడిసెంబర్ ఆఖరికి ఇంకా యెక్కువ మొత్తం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించారు. కేంద్ర ఎరువుల శాఖ ద్వారా డిసెంబర్ నెలకు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన యూరియాలో 86000 మెట్రిక్ టన్నుల ఇప్పటికే కాకినాడ, కృష్ణపట్నం, విశాఖపట్నం, తుత్తుకుడి, గంగవరం, కారైకాల్, జైగఢ్ వంటి వివిధ పోర్టులకు చేరిందని మంత్రి గారు వెల్లడించారు. ఈ నిల్వలను త్వరితగతిన రాష్ట్రానికి తరలించడం అత్యవసరం కాబట్టి, యూరియా రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి, అలాగే కేంద్ర పోర్టు, షిప్పింగ్ ఠ వాటర్‌వేస్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా లేఖల ద్వారా అభ్యర్థించారు. యూరియా రవాణాకు అవసరమైన ఖాళీ రైల్వే రేకులను తక్షణమే కేటాయించడం, పోర్టుల వద్ద క్లియరెన్స్ మరియు హ్యాండ్లింగ్ ప్రక్రియలను వేగవంతం చేయడం, యూరియా రవాణాకు ఇతర సరుకుల కంటే మొదటి ప్రాధాన్యం ఇవ్వడం, అలాగే పోర్టు అధికారు, షిప్పింగ్ లైన్లు, హ్యాండ్లింగ్ ఏజెన్సీ, రైల్వే అధికారుల మధ్య సమన్వయం పెంచి రవాణాలో ఆలస్యాలను నివారించడం వంటి అంశాలను లేఖల ద్వారా కేంద్ర మంత్రులను కోరినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ రవాణా ప్రక్రియను పర్యవేక్షించేందుకు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులను కూడా పోర్టులకు పంపి, సంబంధిత అధికారులతో సంప్రదించాలని ఆదేశించినట్టు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందురాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యతీసుకుంటున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రెవెన్యూ సంస్కరణల పేరిట జగన్ భూ కుంభకోణం

● 22ఏ జాబితాలో రైతుల భూములను చేర్చి ఇబ్బందులకు గురి చేశారు ● భూ దోపిడీకి చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం ● ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల భూములకు రక్షణ కల్పించాం ● రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం మంత్రి అనగాని సత్యప్రసాద్




అమరావ: జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజల భూములకు పూర్తిగా భద్రతే లేకుండా పోయింది. భూ రికార్డులను తారుమారు చేసి వేల ఎకరాల రైతుల భూములను కబ్జా చేశారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితాలో చేర్చి లావాదేవీలను అడ్డుకున్నారు. భూమి ఉన్న రైతే తన భూమిని అమ్మలేని, కొనలేని, అభివృద్ధి చేయలేని దుస్థితిని వైసీపీ ప్రభుత్వం సృష్టించింది. ఒకవైపు ఇడుపులపాయలో అసైన్డ్ భూములను కబ్జా చేస్తూనే మరోవైపు తాడేపల్లిలో బలహీన వర్గాలకు చెందిన భూములను లాక్కున్న పెత్తందారుడిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడు. తెల్లోళ్లు దేశాన్ని దోచుకుంటే.. రెవెన్యూ సంస్కరణల పేరుతో ప్రజల భూములను జే గ్యాంగ్దోచుకుంది. ప్రజల భూములను వారి ప్రమేయం లేకుండా వారికి ఇష్టమొచ్చిన వారి పేర్లు మీద మార్చుకునేలా భయంకరమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తీసుకొచ్చారు. జాయింట్ ఎల్పిఎం పేరుతో రైతులపై లక్షల రూపాయిల భారం మోపి ఆర్థికంగా నాశనం చేశారు. పాస్ పుస్తకాలపై ఉన్న రాజముద్రను తీసేసి జగన్ బొమ్మను ముద్రించనట్లే రైతుల పేర్లు మార్చి వైసీపీ నేతల పేర్లు ఎక్కించుకొని రైతులను రోడ్డున పడేశారు. బొమ్మల పిచ్చితో రూ.750 కోట్ల ప్రజాధనాన్ని జగన్ రెడ్డి వృథా చేశాడు. ఈ భూ దోపిడీ పాలనకు ముగింపు పలికింది కూటమి ప్రభుత్వం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను పూర్తిగా రద్దు చేసి ప్రజల భూములకు చట్టపరమైన రక్షణ కల్పించింది. ప్రైవేట్ భూములను 22ఏ జాబితాలో చేర్చకూడదని స్పష్టమైన ఆదేశాజారీ చేసింది. జాయింట్ ఎల్పిఎంను రద్దు చేసి రైతులపై వేసిన భారాన్ని తొలగించింది. రైతులకు తిరిగి రాజముద్ర ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేశాం. జగన్ హయాంలో రీ-సర్వే పేరిట 6,688 గ్రామాల్లో జరిగిన అక్రమాలపై వచ్చిన వేలాది ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యతీసుకుంటోంది. భూమి అంటే రైతుకు జీవనం, భూమి అంటే బడుగు బలహీన వర్గాల బిడ్డల భవిష్యత్తు. ఆ భవిష్యత్తును కాపాడేందుకు ప్రజల పక్షాన నిలబడేది కూటమి ప్రభుత్వం మాత్రమే. భూ భద్రత, రైతు హక్కు, ప్రజల ఆస్తుల రక్షణ ఇవే మా లక్ష్యం. అనగాని సత్యప్రసాద్.

ఒకేరోజు 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపన

## చరిత్రలో సువర్ణ అధ్యాయం

● విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ ● కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ నేతల పిచ్చి ప్రేలాపన ● విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



విశాఖ : నిన్న విశాఖలో ఒకేరోజు 9 ఐటీ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేశ్ శంకుస్థాపనచేశా రని, ఇది రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం ఉదయం జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, నగర శాసన సభ్యులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....విశాఖ అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు తొమ్మిది జిల్లాలతో విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళు న్నారని చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే నిర్వహించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఇతర మంత్రులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నామన్నారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికరూపొందించినట్లు పేర్కొన్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే వైసీపీ నేతపిచ్చి ప్రేలాపనపేతున్నారని అన్నారు. ప్రజవైసీపీని 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి రాలేదన్నారు. వైసీపీ నేతలకు చేతనైతే ప్రభుత్వానికి సూచన, సలహాఇవ్వాలి తప్ప తప్పుడు ప్రచారాచేయడం మానుకోవాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హితవు పలికారు.

# విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ఇందుకు నిదర్శనం ● కాగ్నిజెంట్ ద్వారా వేలాది ఉద్యోగాలు ● అభివృద్ధిని చూడలేక వైసీపీ నాయకుల హాస్యాస్పద వ్యాఖ్యలు ● గత ప్రభుత్వ పాలనలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చారు - ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నం కేంద్రంగా రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా, ఐటీ ఇండస్ట్రియల్ హబ్గా అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా సాగుతుందో ఇటీవలి కాలంలో జరుగుతున్న పెట్టుబడి సమీకరణస్పష్టంగా నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో ప్రారంభించిన ాకాగ్నిజెంట్ ద్వారా వేలాది ఉద్యోగాకల్పిస్తామని ఆ సంస్థ సీఈఓ ప్రకటించడం రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్లో రూ.13.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడురాష్ట్రానికి రావడం, గతంలో పెట్టుబడుఆకర్షించగలగడం వల్ల విశాఖపట్నం వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో అభివృద్ధిని చూడలేక వైసీపీ నాయకుహాస్యాస్పద వ్యాఖ్యచేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో విశాఖను అభివృద్ధి కేంద్రంగా కాకుండా గంజాయి హబ్గా, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ఆరోపించారు. పెట్టుబడుతీసుకొచ్చామని చెప్పుకున్నా.. అవి కాగితాలపైనే పరిమితమయ్యాయని, ఫేక్ పెట్టుబడిదార్ల పేరుతో భూముల కేటాయింపుల ప్రయత్నాజరిగాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వేసిన అనేక అవినీతి కేసుఒక్కొక్కటిగా కోర్టుల్లో నిలబడకుండా కూలిపోతున్నాయని గుర్తుచేశారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి కోర్టు కోర్టుకు తిరుగుతూ అనేక పిటిషన్లు వేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. రుషికొండపై నిర్మాణాల అంశం, ప్రజాధన వినియోగంపై ప్రజఅన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాసేకరించడం రాజకీయ హాస్యాస్పద చర్యగా మారిందని వ్యాఖ్యానించారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు పరిమితమయ్యారో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని వైసీపీ ముఠా సూచించారు. ప్రజల తీర్పు స్పష్టమని, అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలల్లో ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక దుష్ప్రచారమే ఆయుధంగా చేసుకుందని, ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పులివెందుల కూడా గెలవడం కష్టమని హెచ్చరించారు.

విద్యుత్ రంగంలో గత ఐదేళ్లలో తొమ్మిది సార్లు ఛార్జీపెంచిన గత ప్రభుత్వం.. ఇప్పుడు విమర్శచేయడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీపెంచలేదని, సోలార్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో భారీ పెట్టుబడుతీసుకొస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు, పెన్షన్లు, సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత తీసుకొచ్చామని, అర్హుఎవరైనా మిస్ అయితే మూడు సార్లు వరకు గ్రీవెన్స్ నమోదు చేసుకునే అవకాశం కల్పించామని వివరించారు. ప్రజల దగ్గరకు వెళ్లకుండా ఎయిర్కండిషన్ హాళ్లలో కూర్చొని విమర్శచేయడం.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సలహా, సూచనఇచ్చేందుకు అసెంబ్లీకి రావాలన్నారు. ప్రజల గురించి అసెంబ్లీలో మాట్లాడేందుకు హోదాతో పని లేదని, ప్రజల కోసం పోరాడే వారే నిజమైన నాయకుడు అని విమర్శించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కొద్ది రోజుల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని, ప్రతి పెట్టుబడిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగతంగా సమీక్షిస్తూ నమ్మకాన్ని పెంచుతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, దానిని అడ్డుకునే ప్రయత్నాప్రజసహించరని స్పష్టం చేశారు. అసెంబ్లీకి రావాల్సిన బాధ్యతను వదిలేసి బయట ఉద్యమాచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కనీసం ప్రజఇచ్చిన 11 సీట్లకు న్యాయం చేయాలని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజఅభివృద్ధి, పెట్టుబడు, సంక్షేమాన్ని స్పష్టంగా చూస్తున్నారని, విజన్ ఉన్న నాయకత్వానికి మద్దతు కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఆందోళన పథంలో మానవ సంబంధాలు

ప్రస్తుత ప్రపంచంలో దేశాల మధ్య సంబంధాలు, ప్రజల వ్యక్తిగత జీవితాలు మరియు సామాజిక విలువలు అన్నీ ఒకే ఒక అంశం చుట్టూ తిరుగుతున్నాయి,ఆ అంశమే ఆర్థిక వ్యవహారాలు. ఒకప్పుడు సాంస్కృతిక అనుబంధాలు, స్నేహపూర్వక దౌత్య సంబంధాలు ప్రధానంగా ఉండేవి. కానీ, నేడు ప్రతి అంతర్జాతీయ నిర్ణయం వెనుక లాభాపేక్ష మరియు జాతీయ ఆర్థిక భద్రత ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యం లో, అభివృద్ధి చెందిన యూరోపియన్ మరియు ఆసియా దేశాలలో యువ జనాభా వేగంగా తగ్గిపోతుండటం, వృద్ధులు పెరిగిపోతుండటం అనేది ఒక పెను సంక్షోభంగా మారింది. దీు పరిష్కరించుకోవడాుకి, ఈ దేశాలు తమ సాంప్రదాయ విలువలనూ, సామాజిక కట్టుబాట్లనూ సైతం పక్కన పెట్టి, కేవలం తమ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టు కోవాలనే ఏకైక లక్ష్యంతో, యువత అధికంగా ఉన్న భారతదేశం వంటి దేశాల వైపు దృష్టి సారిస్తున్నాయి. ఈ కొత్త ఆర్థిక అవసరాలు వ్యక్తిగత సంబంధాలను, అంతర్జాతీయ మైత్రిు పూర్తిగా పునర్నిర్వచిస్తున్నాయి.

లిథుమేయా, జర్మనీ వంటి ఐరోపా దేశాలు, అలాగే జపాన్, రష్యా, చైనా వంటి అగ్ర శ్రేణి దేశాలు ఇప్పుడు ప చేయగలిగే యువ జనాభా తగ్గిపోతూ ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాయి. ఈ దేశాలలో జననాల రేటు అత్యంత తక్కువగా నమోదవుతోంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినప్పటికీ, స్త్రీలు విద్య, ఉద్యోగాలపై దృష్టి పెట్టడం, పిల్లలను ఆలస్యంగా కనడం లేదా అసలు కనకపోవడం వలన ఈ పరిస్థితి వచ్చింది. దీంతో ఆయా దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరిగిపోగా, జాతీయ ఉత్పాదకతను నడిపించాల్సిన యువ శ్రామిక శక్తి దారుణంగా తగ్గిపోతోంది. ఈ యువత కొరత ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల ఎదుగుదలకు గొడ్డలిపెట్టుగా మారింది.ఇకపోతే రష్యా వంటి దేశాల్లో యుద్ధాల కారణంగా యువకుల సంఖ్య క్షీణించిపోతూ ఉంది.

ఒక దేశంలో యువత తగ్గడం, వృద్ధులు పెరగడం వలన ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై పెను భారం పడుతోంది. వృద్ధుల జనాభా పెరుగుతున్న కొద్దీ, ప్రభుత్వాలు వారికి పెన్షన్లు, ఆరోగ్య సేవలు మరియు ఇతర సామాజిక భద్రతా పథకాలపై భారీగా ఖర్చు చేయాల్సి వస్తుంది. దీు ఆధారపడే జనాభా నిష్పత్తి పెరుగుదల అంటారు. అంటే, సంపాదించే యువకులు తక్కువగా ఉండగా, వారిపై ఆధారపడే వృద్ధులు ఎక్కువగా ఉండటం. ఈ భారం వలన ప్రభుత్వాలు తమ ఆదాయ్ను పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ఖర్చు చేయలేకపోతున్నాయి. ఫలితంగా, ఆయా దేశాల స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు తగ్గి, ఆర్థిక వ్యవస్థ బలహీనపడటం మొదలవుతుంది.

ఈ సంక్షోభ్ను ఎదుర్కోవడాుకి, యువ జనాభా అధికంగా ఉన్న భారతదేశం వైపు సంపన్న దేశాలు దృష్టి సారించాయి. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగి ఉంది. యువతను వలసల ద్వారా ఆహ్వానించడం అనేది కేవలం నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరత తీర్చడాుకి మాత్రమే కాదు, వారి జననాల రేటును పెంచడాుకి కూడా జరుగుతున్న ప్రయత్నంగా పలు నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా, లిథుమేయా వంటి ఐరోపా దేశాలు తమ యువతులతో వివాహాలు లేదా సహజీవనం ద్వారా పిల్లలను కనడాుకి, తద్వారా తమ దేశ జనాభా, యువశక్తి పెంచడాుకి భారతీయ యువకులను పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదంతా వారి దేశ ఆర్థిక ప్రయోజనాల కోసమే జరుగుతోంది.

ఆర్థిక వ్యవహారాల ప్రాధాన్యత అంతర్జాతీయ సంబంధాలనే కాకుండా, అత్యంత వ్యక్తిగతమైన మరియు సున్నితమైన అంశాలైన లైంగిక సంబంధాలు, కుటుంబ వ్యవస్థ మరియు నైతిక విలువలనూ ప్రభావితం చేస్తోంది. ప్రస్తుత సమాజంలో, యువతరం, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలలో, లైంగిక సంబంధాలను కేవలం ఆర్థిక లేదా సామాజిక లాభాల కోసం ఒక సాధనంగా చూసే ధోరణి పెరుగుతోంది. ఉదాహరణకు, పౌరసత్వం లేదా ధనవంతులైన భాగస్వామి ద్వారా మెరుగైన జీవనశైలి పొందడం కోసం తాత్కాలిక లేదా ఒప్పంద లైంగిక సంబంధాలు, సహజీవనం (లివ్-ఇన్) సర్వసాధారణం అవుతున్నాయి. ఇది ఒకప్పుడు ఉన్న నైతిక విలువలు, కట్టుబాట్లు మరియు కుటుంబ వ్యవస్థకు ఇవ్వబడే గౌరవ్ను క్రమంగా తగ్గిస్తోంది.

వివాహం అనే వ్యవస్థ యొక్క నిర్వచనం కూడా పూర్తిగా మారిపోతోంది. నేటి వివాహాలు ప్రేమ, నమ్మకం, లేదా కుటుంబ విలువల పునాదుల కంటే, ఆర్థిక భద్రత మరియు ఆస్తి పంపకాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. దీకి నిదర్శనం వివాహాుకి ముందే చేసుకునే ఒప్పందాలు విపరీతంగా పెరగడం. ఈ ఒప్పందాలలో భావోద్వేగాల కంటే, విడాకుల సమయంలో ఆస్తి ఎలా విభజించాలి, సంపాదనపై ఎవరికి ఎంత వాటా ఉండాలి అనే లెక్కలే ప్రధానంగా ఉంటున్నాయి. ప్రేమ, పెళ్లి అనే అంశాలు తమ విలువలను కోల్పోయి, కేవలం ఒక ఆర్థిక లావాదేవీగా పరిగణించబడుతున్నాయి.ఈ ఆర్థిక కేంద్రిత వైఖరి కారణంగా, విడాకుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. వివాహంలో ఇద్దరి మధ్య ఆర్థిక పరిస్థితి మారినా, లేదా ఆశించినంత లాభం దక్కకపోయినా, సంబంధాన్ని తేలికగా వదులుకోవడాుకి వెనుకాడడం లేదు. ఇక ఈ బంధంలో నాకు లాభం లేదు అనే ఆర్థిక ఆలోచన పెరిగింది. నైతిక విలువలు, సహనం, మరియు కుటుంబ గౌరవం అనేవి పూర్తిగా పక్కకు పోయి, డబ్బు లేదా వస్తు సంపద ప్రధాన లక్ష్యంగా మారింది. నేటి తరంలో పిల్లలు కనడం లేదా కుటుంబ్ను కొనసాగించడం కంటే, వ్యక్తిగత ఆర్థిక స్వాతంత్ర్యం, ఉన్నత జీవనశైలికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతోంది.

మొత్తంగా, ఆర్థిక ప్రయోజనాలు వ్యక్తిగత సంబంధాలను శాసించే ప్రధాన శక్తిగా మారాయి. ఇది కుటుంబ విలువలను, నైతిక బంధాలను బలహీనపరుస్తోంది. ఒకప్పుడు ముఖి నడిపించిన ప్రేమ, నమ్మకం వంటి భావోద్వేగాలు ఇప్పుడు డబ్బు, అధికారం, మరియు ఆర్థిక లాభాల ముందు ప్రాధాన్యత కోల్పోయి, కేవలం ఆర్థిక ప్రయోజనం కోసం ఏర్పడిన బంధాలుగా మారుతున్నాయి. ఈ మార్పు సమాజం యొక్క భవిష్యత్ నిర్మాణంపైనా, సామాజిక విలువలపైనా దీర్ఘకాలిక ప్రభావం చూపనుంది.

ఆధుక సాంకేతికత, ముఖ్యంగా సామాజిక మాధ్యమాలు, మానవ సంబంధాల విలువలు మరియు ఆర్థిక ధోరణుల మార్పునకు ఒక ఉత్ప్రేరకంగా పచేశాయి. సామాజిక మాధ్యమాలు రాకముందు, ప్రజలు తమ చుట్టూ ఉన్న సమాజం, కుటుంబం మరియు స్థాుక విలువల ఆధారంగా తమ జీవిత్ను అంచనా వేసుకునేవారు. కానీ ఇప్పుడు, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ ,టిక్ టాక్ వంటి వేదికల ద్వారా, ప్రపంచంలోనే అత్యంత ధనవంతులు మరియు అత్యంత విలాసవంతమైన జీవితాలను గడుపుతున్న వ్యక్తుల జీవనశైలి ప్రతిరోజూ వీక్షిస్తున్నారు. ఈ నిరంతర వీక్షణ యువతలో 'మెటీరియలిస్టిక్ గోల్స్' ను విపరీతంగా పెంచింది.

సాంకేతికత యొక్క ఈ ప్రభావం వలన, వ్యక్తిగత విలువలు మరియు ఆర్థిక స్థితి ప్రదర్శన ముఖ్యమైపోయాయి. సామాజిక మాధ్యమాలలో తమ స్థాయి, బ్రాండెడ్ వస్తువులను, ఖరీదైన ప్రయాణాలను ప్రదర్శించడం అనేది ఒక కొత్త సామాజిక ప్రమాణంగా మారింది. దీు వలన, భాగస్వామి ఎంచుకోవడంలో కూడా ప్రేమ, నమ్మకం వంటి గుణాల కంటే, ఆ భాగస్వామి ఆర్థికంగా ఎంత బలంగా ఉన్నాడు లేదా వారి జీవనశైలి ఎంతగా ప్రదర్శించగలడు అనే అంశాుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. సంపదను ప్రదర్శించే వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో అధిక గుర్తింపు పొందడం, అధిక మంది అనుచరులను కలిగి ఉండటం ఈ ధోరణికి మరింత బల్ను చేకూర్చింది. మరోవైపు, ఆన్‌లైన్ డేటింగ్ వేదికలు మరియు యాప్‌లు సంబంధాలను కేవలం ఎంపిక చేసుకునే వస్తువులుగా మార్చేశాయి. ఈ యాప్‌లలో, ఆకర్షణ, ఆర్థిక నేపథ్యం మరియు తక్షణ సంతృప్తి వంటి అంశాల ఆధారంగా సంబంధాలను ఎంచుకోవడం లేదా రద్దు చేయడం చాలా తేలికైంది. ఈ ప్రక్రియ వలన, బంధాలు సులభంగా ఏర్పడడం, అంతే సులభంగా తెగిపోవడం సర్వసాధారణమై, సంబంధాల పట్ల నిబద్ధత మరియు కుటుంబ విలువలు తగ్గిపోయాయి. సాంకేతికత అందించిన ఈ తక్షణ ఎంపిక సౌలభ్యం, జీవిత భాగస్వామి పట్ల ఎక్కువ కాలం నిలబడాల్సిన నైతిక బాధ్యతను తగ్గించి, కేవలం ప్రస్తుత అవసరాలకు అనుగుణమైన ఆర్థిక లేదా లైంగిక భాగస్వామ్యం మాత్రమే ముఖ్యమనే భావనను బలంగా నాటుతోంది. ఈ ఆర్థిక అవసరాల వలన ప్రపంచంలో మానవ సంబంధాలు మరియు సామాజిక విలువల తీరుతెన్నులు మారుతున్నాయి. ఒకప్పుడు పవిత్రంగా భావించిన వివాహం, ప్రేమ వంటి వ్యక్తిగత సంబంధాలు కూడా ఇప్పుడు ఆర్థిక ప్రయోజనాలతో ముడిపడు తున్నాయి. వలస వచ్చిన యువతకు పౌరసత్వం, మెరుగైన జీవితం, ఆర్థిక ప్రోత్సాహకాలు లభిస్తుంటే, ఆయా దేశాలకు శ్రామిక శక్తి, సంతానం లభిస్తోంది. ఒప్పంద వివాహాలు, సహజీవనంమరియు సంబంధాలు ఇవన్నీ ఇప్పుడు దేశ ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా నిర్వచించబడుతున్నాయి. ఈ పరిణామం సాంప్రదాయ విలువలను పక్కన పెట్టి, కేవలం ఆర్థిక లాభం కోసం మనుషులను ఉపయోగించుకునే ధోరణి అంతర్జాతీయ స్థాయిలో పెంచుతోంది. ఈ కొత్త ధోరణి భవిష్యత్ అంతర్జాతీయ సంబంధాలను పూర్తిగా మార్చేస్తుందనడంలో సందేహం లేదు.నేటి ప్రపంచం ఆర్థిక ప్రయోజనాలే సర్వస్వంగా మారిన ఒక సంక్లిష్ట దశలోకి ప్రవేశించింది. ఒకవైపు అభివృద్ధి చెందిన దేశాలలో యువ శక్తి క్షీణించిపోవడం వలన ఏర్పడిన ఆర్థిక అవసరం, మరోవైపు సామాజిక మాధ్యమాల ద్వారా పెరిగిన వస్తు సంపదపై మోజు కలగలిసి, మానవ సంబంధాల ప్రాథమిక విలువలనే మార్చివేశాయి. వివాహం, ప్రేమ, మరియు లైంగిక సంబంధాలు వంటి వ్యక్తిగత బంధాలు తమ పవిత్రతను కోల్పోయి, కేవలం ఆర్థిక లాభం లేదా తక్షణ సంతృప్తి కోసం చేసుకునే ఒప్పందాలుగా మారుతున్నాయి. నైతిక విలువల స్థానంలో డబ్బు మరియు సులభమైన ఎంపికలు ప్రధానం కావడంతో, కుటుంబ వ్యవస్థకు, నిబద్ధతకు ఉన్న గౌరవం తగ్గిపోయింది. సాంకేతికత మరియు ప్రపంచీకరణ వేగవంతం చేసిన ఈ ధోరణి, వ్యక్తిగత జీవితంపై ఆర్థిక అంశాల పెత్తన్ను సూచిస్తుంది. భవిష్యత్తులో, సమాజాలు తమ నైతిక పునాదులను, మానవ సంబంధాల విలువలను తిరిగి నిలబెట్టుకోకపోతే, ఆర్థికంగా బలోపేతం అవుతున్నప్పటికీ, సామాజికంగా అత్యంత బలహీనమైన ప్రపంచ్ను మనం చూడక తప్పదు.

# నిస్వార్థ సేవే శివరాజ్ పాటిల్.. నినాదం



- మహారాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా, ఆ తర్వాత సభాపతిగా అద్భుత తీరు
- విద్యారంగంలో సాధించిన విజయాలు అనిర్వచనీయం
- హోంమంత్రిగా దేశ అంతర్గత భద్రతను పర్యవేక్షణ - తీవ్రవాద నిరోధక చర్యలు అమోఘం
- రాజకీయాలలో స్థిరత్వానికి, సమర్థతకు తగిన నిర్ణయాలు ఆయనవి
- పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రమాణాలపై లోతైన గౌరవానికి ప్రతీక

**తేజస్విని**
**హైదరాబాద్**

భారత రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం, నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర హోంమంత్రి శివరాజ్ విశ్వనాథ్ పాటిల్ (90) కన్నుమూశారు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, మహారాష్ట్రలో లాతూర్‌లో తన నివాసంలో శుక్రవారం (డిసెంబర్ 12, 2025) ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు, ఇతర పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

**జీవిత విశేషాలు:** శివరాజ్ పాటిల్ 1935 అక్టోబరు 12న అప్పటి హైదరాబాద్ సంస్థానం (ప్రస్తుత మహారాష్ట్ర)లోని మరాఠ్వాడా ప్రాంతంలో గల లాతూర్ జిల్లా, చకూర్ గ్రామంలో జ్మంచారు. మరాఠ్వాడా ప్రాంతం సాంస్కృతికంగా, రాజకీయంగా చైతన్యవంతమైన నేపథ్యాన్ని కలిగి ఉంది, ఇది పాటిల్ గారి బాల్యం నుంచే ఆయనలో ప్రజా సేవ చేయాలనే బలమైన కోరికను పెంచింది. వ్యవసాయ కుటుంబంలో జ్మంచినప్పటికీ, ఆయన ఉన్నత విద్యకు అధిక ప్రాధాన్యతుచ్చారు, ఇది ఆయన భవిష్యత్తు రాజకీయ జీవితాుకి ఒక బలమైన పునాది వేసింది.

విద్యాభ్యాసం ,వృత్తి జీవితం: పాటిల్ హైదరాబాద్‌లోని ఉస్మాయా విశ్వవిద్యాలయం నుంచి సైన్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు. సైన్స్ విద్య ఆయనకు ఒక క్రమశిక్షణతో కూడిన ఆలోచనా విధాన్ను అందించింది. ఆ తర్వాత, ముంబై విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం అభ్యసించి, న్యాయవాదిగా వృత్తి జీవిత్ను ప్రారంభించారు. న్యాయవాదిగా పచేసిన అనుభవం రాజ్యాంగం, చట్టాలపై ఆయనకు లోతైన జ్ఞాన్ను ఇచ్చింది, ఇది పార్లమెంటు వ్యవహారాలలో మరియు సభాపతిగా ఆయన పాత్రలో ఎంతో ఉపకరించింది. విద్యారంగంలో ఆయన సాధించిన ఈ విజయాలు, రాజకీయాలలో ఆయన స్థిరత్వాుకి, సమర్థతకు తోడ్పడ్డాయి.కుటుంబ జీవితం ,స్థాుక రాజకీయాల ఆరంభం: 1963 జూన్‌లో ఆయన విజయా పాటిల్‌ను వివాహం చేసుకున్నారు. వారి అన్యోన్య దాంపత్యం రాజకీయ ఒడిదొడుకులలో ఆయనకు మానసిక స్థైర్యాన్ని అందించింది. ఈ దంపతులకు ఒక కుమారుడు (శైలేష్ పాటిల్) మరియు ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సహకారం ఉన్నత లక్ష్యాలను చేరుకోవడాుకి ఆయనకు శక్తుచ్చింది. ఈ వ్యక్తిగత స్థిరత్వమే ఆయన వృత్తిపరమైన ఎదుగుదలకు దోహదపడింది.

న్యాయవాద వృత్తితో పాటు, ఆయన తన ప్రజా జీవిత్ను లాతూర్ ముున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుడిగా (1967-69) ప్రారంభించారు. స్థాుక సంస్థల అధ్యక్షుడిగా ఆయన పచేసిన అనుభవం, క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, పాలనా యంత్రాంగం యొక్క లోపాలు మరియు బలాలు గురించి ప్రత్యక్ష అవగాహన కల్పించింది. ఈ అనుభవం ఆయన జాతీయ స్థాయి నాయకత్వాుకి, పాలనలో తీసుకున్న నిర్ణయాలకు పునాదిగా నిలిచింది.

**రాజకీయ ప్రస్థానం:** పాటిల్ తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో నిస్వార్థ సేవ, నిబద్ధత మరియు నిష్పాక్షికతకు పేరుగాంచారు. నాలుగు దశాబ్దాలకు పైగా ఆయన భారత రాజకీయాలలో క్రియాశీలకంగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీలో అత్యంత విశ్వసనీయ నాయకుడిగా, పరిపాలనా దక్షుడిగా గుర్తింపు పొందారు.

మహారాష్ట్ర రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర: 1973 నుంచి 1980 వరకు ఆయన రెండుసార్లు లాతూర్ రూరల్ నియోజకవర్గం నుంచి మహారాష్ట్ర శాసనసభ సభ్యుడిగా ఎున్నకయ్యారు. రాష్ట్ర శాసనసభలో ఆయన చురుకైన పాత్ర పోషించడం ద్వారా, రాష్ట్ర సమస్యలపై ఆయనకున్న పట్టు స్పష్టమైంది. ఈ సమయంలోనే ఆయన రాష్ట్ర శాసనసభ వ్యవహారాలపై పూర్తి అవగాహన సాధించారు, ఇది ఆయనకు భవిష్యత్తులో సభాపతిగా పచేయడాుకి మార్గం సుగమం చేసింది.

శాసనసభ సభ్యుడిగా ఉన్న కాలంలో, ఆయన మహారాష్ట్ర శాసనసభకు ఉప సభాపతిగా, ఆ తర్వాత సభాపతిగా కూడా పచేశారు. సభాపతిగా ఆయన చూపిన నిష్పాక్షికత మరియు నియమ నిబంధనలకు ఇచ్చిన ప్రాధాన్యత, అు పార్టీల సభ్యుల గౌరవ్ను చూరగొన్నాయి. సభలో చర్చలు నిర్మాణాత్మకంగా, నియమావళికి లోబడి జరిగేలా చూడటంలో ఆయన విజయం సాధించారు. సభాపతిగా ఆయన అనుభవం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రమాణాలపై ఆయనకున్న లోతైన గౌరవ్ను తెలియజేస్తుంది.

**కేంద్ర రాజకీయాలు :** 1980లో లాతూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తొలిసారిగా గెలిచి కేంద్ర రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1980 నుంచి 1999 వరకు ఆయన వరుసగా ఏడుసార్లు లోక్‌సభకు ఎున్నకై రికార్డు సృష్టించారు. ఈ అజేయమైన విజయం మరాఠ్వాడా ప్రాంత ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతకు మరియు ఆ ప్రాంతంలో ఆయనకున్న తిరుగులేని ప్రజాదరణకు నిదర్శనం. కేంద్ర రాజకీయాల్లో ఆయన పాత్ర కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన స్తంభంగా నిలిచింది, ముఖ్యంగా కాంగ్రెస్ బలహీనపడిన సమయాల్లో సైతం ఆయన తన నియోజకవర్గ్ను కాపాడుకోగలిగారు.ఇందిరా గాంధీ మరియు రాజీవ్ గాంధీ మంత్రివర్గాలలో ఆయన పలు కీలక శాఖ లకు కేంద్ర సహాయ మంత్రిగా పచేశా రు. రక్షణ ఉత్పత్తి, వాణిజ్యం, శాస్త్ర సాంకేతి కత, పౌర విమానయానం వంటి ముఖ్యమైన శాఖలలో ఆయన సమర్థవంతమైన సేవలను అందించారు. పరిపాలనా విషయాలలో ఆయనకున్న పట్టు, దూరదృష్టి, సాంకేతిక విషయాలపై ఆసక్తి, ఆయా శాఖల అభివృద్ధికి ఆయన చేసిన సహకారాన్ని ప్రతిబింబిస్తాయి. 1991 నుంచి 1996 వరకు 10వ లోక్‌సభ సభాపతిగా ఆయన పచేసిన కాలం, ఆయన రాజకీయ జీవితంలో అత్యంత గౌరవప్రదమైన ఘట్టం. ఈ సమయంలో ఆయన రాజకీయ విభేదాలకు అతీతంగా సభను నడిపారు, సభ్యులందరికీ మాట్లాడే అవకాశం కల్పించారు మరియు పార్లమెంటరీ ప్రమాణాలను ఉన్నత స్థాయిలో నిలబెట్టారు. ఈ పాత్రలో ఆయన చూపిన నిష్పక్షపాత వైఖరి మరియు హుందాతనం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి.

**కేంద్ర హోంమంత్రిగా:** 2004 లోక్‌సభఎున్నికల్లో ఓటమిపాలైనప్పటికీ, దేశ అం తర్గత భద్రత మరియు పరిపాలనలో ఆయనకున్న అపారమైన అనుభవ్ను గుర్తిం చిన కాంగ్రెస్ అధిష్ఠానం, ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసి, యూపీఏ ప్రభు త్వంలో అత్యంత కీలకమైన కేంద్ర హోంమంత్రి పదవి (2004-2008) అప్పగిం చింది. హోంమంత్రిగా ఆయన బాధ్యతలు చాలా కీలకమైనవి; దేశ అంత ర్గత భద్రతను పర్యవేక్షించడం, సరిహద్దు నిర్వహణ, తీవ్రవాద నిరోధక చర్యలు మరియు రాష్ట్రాల మధ్య సమన్వయం వంటి సవాళ్లను ఆయన సమర్థవంతంగా ఎదుర్కొ న్నారు. ఈ కాలంలోనే దేశభద్రతా వ్యవస్థనుబలోపేతంచేయడాుకి అనేక చర్యలు తీసుకున్నారు. 26/11 ముంబై దాడులు -నైతిక బాధ్యత: 2008 నవంబర్ 26న ముంబైపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడులు ఆయన రాజకీయ జీవితంలో ఒక కీలకమైన మలుపు. ఈ దాడులు దేశ భద్రతా వ్యవస్థలో ఉన్న లోపాలను తీవ్రంగా ఎత్తి చూపాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో, శివరాజ్ పాటిల్ భద్రతా వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ, స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేశారు. ఈ చర్య నేటి రాజకీయ నాయకులకు ఒక గొప్ప ఆదర్శంగా నిలిచింది.

ఆధుక భారత రాజకీయాలలో పదవులకు అతుక్కుపోయే ధోరణి సర్వసాధారణంగా మారిన తరుణంలో, పాటిల్ గారు అత్యంత కీలకమైన కేంద్ర హోంమంత్రి పదవి కేవలం నైతిక బాధ్యతతో త్యజించడం ఆయన వ్యక్తిత్వంలోని గొప్పతన్ను చాటుతుంది. అత్యున్నత ప్రమాణాలు, విలువలు మరియు నైతికతకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను ఇది స్పష్టం చేస్తుంది. పాటిల్ గారి రాజీనామా, రాజకీయాల్లో నైతికతకు ప్రాధాన్యతుచ్చే ఒక అరుదైన సంస్కృతి ప్రతిబింబిస్తుంది, ఇది భవిష్యత్తు తరాల రాజకీయ నాయకులకు ఒక పాఠం లాంటిది.కేంద్ర హోంమంత్రి పదవి నుంచి వైదొలగిన తర్వాత కూడా శివరాజ్ పాటిల్ దేశాుకి సేవ చేయడంలో వెనుకాడలేదు. ఆయనకున్న అనుభవ్ను, పరిపాలనా సామర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి, కీలకమైన రాజ్యాంగ పదవులను అప్పగించింది.

**పార్లమెంటరీ వ్యవహారాలపై పట్టు:** శివరాజ్ పాటిల్ కేవలం ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాక, పార్లమెంటరీ వ్యవహారాలపై అపారమైన పట్టు ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. శాసనసభ సభ్యుడిగా, లోక్‌సభ సభ్యుడిగా, మరీ ముఖ్యంగా లోక్‌సభ సభాపతిగా ఆయన చూపిన నైపుణ్యం అసాధారణమైనది. ఆయ న ప్రతి ప్రసంగం లేదా చర్చ హుందాగా, చట్టబద్ధంగా ఉండేది.

**పార్లమెంటరీ నిబంధనలపై ఆధిపత్యం:** సభాపతిగా (1991-1996) ఆయన పార్లమెం టరీ నియమాలు, పద్ధతులు మరియు సంప్రదాయాలపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. సభలో ఎలాంటి గందరగోళ పరిస్థితులు వచ్చినా, నియమావళిలోని అంశాలను ఉటంకిస్తూ, సభ్యులను సక్రమ మార్గంలో నడిపించేవారు. సభ్యులు తమ హక్కులను సక్రమంగా ఉపయోగించుకునేలా ప్రోత్సహించారు, అదే సమయంలో సభా సమయ్ను మరియు గౌరవ్ను కాపాడటంలో కఠినంగా ఉండేవారు. ఆయన పదవీకాలంలో, 10వ లోక్‌సభ అనేక ముఖ్యమైన శాసనాలను మరియు తీర్మానాలను ఆమోదించింది.

**రాజకీయాలను మించిన గౌరవం:** పాటిల్ సభాపతిగా వ్యవహరించిన తీరు, అధికార మరియు ప్రతిపక్ష పార్టీల సభ్యులందరి నుండి గౌరవ్ను పొందింది. ఆయన నిష్పాక్షిక వైఖరి కారణంగా, ఆయన తీసుకున్న నిర్ణయాలను తరచుగా ఏ పార్టీ కూడా ప్రశ్నించలేదు. ఆయన సంభాషించే విధానంలో ఉన్న మృదుత్వం మరియు దృఢత్వం యొక్క సమ్మేళనం, ఉద్రిక్త పరిస్థితులను సైతం శాంతపరచడాుకి సహాయపడింది. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, చట్టసభల పవిత్రతను కాపాడటంపై ఆయన దృష్టి కేంద్రీకరించేవారు.

**న్యాయ శాస్త్ర అనుభవం :** న్యాయశాస్త్రం అభ్యసించిన వ్యక్తిగా, చట్టసభల్లోని విధానాలు మరియు నియమాలపై ఆయనకున్న అవగాహన అసాధారణమైనది. అనేక కీలకమైన రాజ్యాంగ సవరణలు మరియు చట్టపరమైన సంస్కరణలపై జరిగిన చర్చలలో ఆయన చురుకుగా పాల్గన్నారు. ఆయన అభిప్రాయాలు ఎప్పుడూ చట్టపరమైన దృక్పథం, రాజ్యాంగ నియమాలకు లోబడి ఉండేవి. ఈ పరిజ్ఞానం ఆయ న కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా, చట్టసభల యొక్క సమర్థుడైన కార్యకర్తగా ఎదగడాుకి దోహదపడింది.

**6పరిపాలనా దక్షత - బహుళ శాఖల నిర్వహణ:** కేంద్ర సహాయ మంత్రిగా శివరాజ్ పాటిల్ నిర్వహించిన రక్షణ, వాణిజ్యం, శాస్త్ర సాంకేతికత వంటి శాఖలు, దేశ అభివృద్ధికి మరియు భద్రతకు అత్యంత కీలకమైనవి. ఈ శాఖలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయన పరిపాలనా దక్షత మరియు దూరదృష్టి స్పష్టంగా కుపించాయి.రక్షణ, సాంకేతికతపై దృష్టి: రక్షణ ఉత్పత్తి శాఖలో మంత్రిగా పచేసినప్పుడు, దేశీయంగా రక్షణ పరికరాల తయారీ ప్రోత్సహించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. సాంకేతికతకు మరియు పరిశోధనలకు ఆయన అధిక ప్రాధాన్యతుచ్చారు. శాస్త్ర సాంకేతిక శాఖల నిర్వహణలో, దేశంలో శాస్త్రీయ పరిశోధన మరియు అభివృద్ధి వ్యవస్థను బలోపేతం చేయడాుకి కృషి చేశారు. శాస్త్రవేత్తలకు మరియు పరిశోధకులకు ప్రోత్సాహ్ను అందించడంలో ఆయన కృషి గణనీయమైనది.

**వాణిజ్యం,పౌర విమానయానంలో సంస్కరణలు:** వాణిజ్య శాఖ మంత్రిగా, అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రయోజనాలను కాపాడటంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. దేశీయ పరిశ్రమలకు మద్దతు ఇస్తూనే, అంతర్జాతీయ వాణిజ్య విధానాలకు అనుగుణంగా సంస్కరణలను ప్రోత్సహించారు. పౌర విమానయాన మంత్రిగా, దేశంలో విమానయాన రంగ మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేశారు, ఆ సమయంలో విమానాశ్రయాల ఆధుకీకరణ మరియు విస్తరణపై దృష్టి సారించారు.సమగ్ర పాలనా విధానం: పాటిల్ పాలనా విధానం ఎల్లప్పుడూ సమగ్రంగా, పారదర్శకంగా ఉండేది. ఆయన నిర్వహించిన ప్రతి శాఖలోనూ, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో నిపుణులను సంప్రదించడం మరియు దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేయడంపై ఆయన దృష్టి సారించేవారు. తన శాఖల పతీరుపై లోతైన సమీక్షలు నిర్వహించడం, లక్ష్యాలను నిర్దేశించడం మరియు ఆ లక్ష్యాలను చేరుకోవడాుకి అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం ఆయన శైలి. ఈ సమర్థత, ఆయన ఏ శాఖ బాధ్యత తీసుకున్నా, దాని విజయవంతంగా నడిపించడాుకి దోహదపడింది.

**గవర్నర్‌గా సేవలు:** 2010 నుంచి 2015 వరకు ఆయన పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంత అడ్మిుస్ట్రేటర్‌గా సమర్థవంతంగా పచేశారు. ఈ సరిహద్దు రాష్ట్రంలో ఆయన శాంతి భద్రతలను కాపాడటం, పంజాబ్ రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకోవడం మరియు పరిపాలనను సజావుగా నడపడంలో తన సుదీర్ఘ రాజకీయ అనుభవ్ను ఉపయోగించారు. చండీగఢ్ అడ్మిుస్ట్రేటర్‌గా కూడా ఆ ప్రాంతంలో మౌలిక వసతులు మరియు పాలనా సంస్కరణలకు కృషి చేశారు.

**నిష్కళంకమైన సేవకు నిదర్శనం:** శివరాజ్ పాటిల్ మొత్తం రాజకీయ ప్రస్థానం నిష్కళంకమైన సేవకు ఒక గొప్ప ఉదాహరణ. వివాదాలకు దూరంగా, కేవలం ప్రజా సేవకు మరియు రాజ్యాంగ విలువలకు కట్టుబడి పచేయడం ఆయన ప్రత్యేకత. ఆయన పదవుల నిర్వహణలో చూపిన హుందాతనం మరియు నియమ నిబద్ధత దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాుకి ఒకగొప్ప ఆస్తిగా నిలిచాయి. రాజకీయాలలో ఉన్న త విలువలు మరియు నిస్వార్థ సేవకు ఆయన ఒక సజీవ సాక్ష్యంగా నిలిచారు.శివరాజ్ పాటిల్ మరణం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాక, విలువలతో కూడిన భారత రాజకీయాలకు కూడా తీరు లోటు. ఆయన దేశాుకి చేసిన సేవలు, ప్రజా జీవితంలో ఆయనపాటించిన నైతికవిలువలు ఎప్పటికీచిరస్మరణీయంగా ఉంటాయి.

**నైతిక వారసత్వం - రాజకీయ విలువలు:** శివరాజ్ పాటిల్ భారత రాజకీయాలకు అందించిన అతిపెద్ద వారసత్వం ఆయన ఉన్నతమైన నైతిక విలువలు మరియు రాజీలేు నిబద్ధత. నేటి రాజకీయ వాతావరణంలో, ఆయన జీవితం నిజాయితీ మరియు సేవా నిరతికి ఒక గొప్ప పాఠంగా నిలుస్తుంది.

**నైతిక బాధ్యతకు అత్యున్నత ప్రాధాన్యత:** 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత, రాజకీయంగా ఆయన పదవికి రాజీనామా చేయడం కేవలం ఒక నిర్ణయం కాదు, అది విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన ఇచ్చిన అత్యున్నత ప్రాధాన్యతను సూచిస్తుంది. దేశ భద్రతా వ్యవస్థలో లోపాలకు హోంమంత్రిగా నైతిక బాధ్యత వహించడం ద్వారా, రాజ్యాంగ పదవి యొక్క పవిత్రతను మరియు బాధ్యతను ఆయన చాటి చెప్పారు. ఆధుక రాజకీయాల్లో ఇది ఒక అరుదైన ఉదాహరణ, దీు రాజకీయ పార్టీలకతీతంగా అనేక మంది నాయకులు గౌరవించారు.

**సరళత - సౌమ్యత:** తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన ఎప్పుడూ వివాదాలకు తావు ఇవ్వలేదు, ఇది ఆయన వ్యక్తిత్వంలోని సరళతకు మరియు సౌమ్యతకు నిదర్శనం. ఉన్నత పదవులను అలంకరించినప్పటికీ, ఆయన తన వ్యక్తిగత జీవితంలో నిరాడంబరతను పాటించారు. ప్రతిపక్ష నాయకులతో కూడా ఆయన స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించారు, ఇది ఆయనను అందరికీ ఆమోదయోగ్యమైన నాయకుడిగా నిలబెట్టింది.

**తరం కోసం ఒక ఆదర్శం:** శివరాజ్ పాటిల్ జీవితం - రాజకీయ ప్రస్థానం, యువ రాజకీయ నాయకులకు ఒక గొప్ప ఆదర్శం. పదవి కంటే ప్రజాసేవ మరియు నైతికత ముఖ్యము ఆయన నిరూపించారు. ఆయన చూపిన నిబద్ధత మరియు హుందాతనం, రాజకీయాలు కేవలం అధికారం కోసం కాకుండా, ప్రజా సంక్షేమం కోసం కూడా చేయవచ్చు నిరూపించాయి. ఆయన వారసత్వం భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువలకు కట్టుబడిన నాయకత్వం ఎంత ముఖ్యమో గుర్తు చేస్తుంది.

శివరాజ్ పాటిల్ మరణం భారత రాజకీయాలలో ఒక సౌమ్యుడైన, నిబద్ధత కలిగిన యుగాుకి ముగింపు పలికింది. ఆయన లేు లోటు భారత పార్లమెంటుకు తీరుది. ఏడుసార్లు లోక్‌సభ సభ్యుడిగా, రక్షణ మరియు వాణిజ్యం వంటి అనేక కీలక శాఖలకు మంత్రిగా పచేసినప్పటికీ, 10వ లోక్‌సభ స్పీకర్‌గా ఆయన పోషించిన పాత్ర అజరామరం. సభలో హుందాతనం, నిష్పక్షపాత వైఖరు ప్రదర్శిస్తూనే, పార్లమెంటరీ కమిటీల వ్యవస్థను బలోపేతం చేసి, సభా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిన ఘనత ఆయనది. కేంద్ర హోంమంత్రిగా 2008 ముంబై దాడుల (26/11) అనంతర పరిణామాలలో ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయడం, అధికారం కంటే విలువలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను చాటిచెప్పింది. శివరాజ్ పాటిల్ రాజ్యాంగ విలువలు, పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల లోతైన గౌరవం కలిగిన వ్యక్తిగా, తర్వాతి తరాల రాజకీయ నాయకులకు ఒక ఆదర్శప్రాయమైన మార్గదర్శిగా నిలిచిపోతారు.

# సంచార్ సాథి యాప్ వివాదం ఎందుకు?

**డా. ముచ్చుకోట సురేష్ బాబు**
**9989988912**

కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథి అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పు సరిగా ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలనే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బుధవారం వెనక్కి వెళ్లింది. గోప్యతా భయం, ప్రభుత్వ నిఘా ఆందోళన, ప్రతిపక్ష వ్యతిరేకత టెక్ కంపెనీల అసంతృప్తి ఎదుర్కొన్న తర్వాత ఈ అరుదైన విధాన మార్పు చోటుచేసుకుంది. సంచార్ సాథి యాప్ ఏమి చేస్తుంది అు స్మార్ట్ ఫోన్ ఉపయో గదారులు తెలుసుకోవాల్సిన విషయం. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభిం చబడిన సంచార్ సాథి, ప్రజల కోసం రూపొందించిన టెలికాం సెక్యూరిటీ యాప్ గా ప్రభుత్వం పేర్కొంటుంది. ఈ యాప్ ద్వారా ఉపయోగదారులు తమ మొబైల్ ఫోన్లు పోయినప్పుడు లేదా దొంగిలించబడినప్పుడు ఐయంఈఐ ఆధారంగా ట్రాక్ చేసి బ్లాక్ చేయవచ్చు. తమ పేరుతో ఎు మొబైల్ కనెక్షన్లు నమోదయ్యాయి తెలుసుకోవచ్చు, మోసపూరిత నంబర్లను గుర్తించి రద్దు చేయవచ్చు, అనుమా నాస్పద కాల్స్‌ను రిపోర్ట్ చేయవచ్చు, అలాగే వాడిన ఫోన్లు కొనుగోలు చేసే ముందు అవి నిజమైనవేనా అు ధృవీకరించవచ్చు. ఇప్పటి వరకు ఈ యాప్ 1.4 కోట్ల సార్లు డౌన్‌లోడ్ చేయబడింది, 42 లక్షలకుపైగా దొంగిలించబడిన ఫోన్లను బ్లాక్ చేయడంలో మరియు 3 కోట్లకు పైగా మోసపూరిత మొబైల్ కనెక్షన్లు నిలిపివే యడంలో సహాయపడింది ప్రభుత్వం చెబుతోంది. నవంబర్ 28న జారీ చేసిన ఆదేశం ప్రకారం ఆపిల్, శాంసంగ్, షియోమీ వంటి కంపెనీలు భారత్‌లో అమ్మే ప్రతి కొత్త ఫోనులో ఈ యాప్‌ను తప్పుసరిగా ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలి. ఈ యాప్ మొదటిసారిగా ఫోన్ ఆన్ చేసేటప్పుడు కుపించాలి, పచేయాలి, మరియు ఉపయోగ దారులు దీు తొలగించు లేనట్లుగా ఉండాలు ఆదేశించింది. ఇప్పటికే తయారైన ఫోన్లకూ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ల ద్వారా యాప్‌ను చేరవేయాలు సూచించారు. ఐయంఈఐ టాంపరింగ్ పెరుగుతుండటంతో నేరస్థుల గుర్తింపు కష్టమవుతుందు ప్రభుత్వం ఈ నిర్ణయ్ను సమర్థించింది ఈ ఆదేశాలు వివాదాస్పదంగా తయార య్యాయి. ఈ ఆదేశం బహిర్గతం కావడంతో గోప్యతా నిపుణులు, సివిల్ సొసైటీ సంస్థలు, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా స్పందించాయి. ప్రభుత్వం తొలగించలేు యాప్ ను తప్పుసరిగా పెట్టడం రాజ్యాంగాుకి విరుద్ధం అు కాంగ్రెస్ పార్టీ అభిప్రాయ పడింది. ఐటీ నిపుణులు ఇది నిఘాకు మార్గం సుగమం చేస్తుందు హెచ్చరించారు. ఆపిల్ గోప్యతా సమస్యల కారణంగా ఈ ఆదేశాుకి అనుగుణంగా వ్యవహరించబోము సంకేతాలు ఇచ్చింది. ఇదే సమయంలో కొత్త టెలికాం సైబర్ సెక్యూరిటీ నిబంధనల కింద వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లపై కొత్త పరిమితుల కారణంగా ప్రభుత్వం మరింత విమర్శలను ఎదుర్కొంటోంది. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వంటి సంస్థలు ఈ ఆదేశ్ను పారదర్శకత లేు, అధిక జోక్యంతో కూడిన చర్యగా పేర్కొన్నాయి. ఆందోళనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కమ్యూుకేషన్స్ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా పార్లమెంటులో మాట్లాడుతూ "స్నూపింగ్ అసాధ్యం, ఎప్పటికీ జరగదు" అు అన్నారు. యాప్ ప్రజలను సైబర్ మోసాల నుంచి రక్షించడాుకి ఉద్దేశించబడిందు ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయ్ను పునర్ విమర్శించడాుకి ప్రభుత్వం సిద్ధంగా ఉందు సూచించారు. బుధవారం సాయంత్రాుకి డిఓటి ఆదేశ్ను అధికారికంగా వెనక్కి తీసుకుంది. స్వచ్ఛందంగా యాప్ డౌన్‌లోడ్‌లు ఒక్కరోజులోనే 6 లక్షలకు పెరగడంతో బలవంతపు ప్రీలోడ్ అవసరం లేదు డిఓటి పేర్కొంది. పౌర ప్రజా సంఘాలు, సైబర్ సెక్యూర్టీ నిపుణులు, విపక్షాలు విమర్శలతో ప్రభుత్వం సంచార్ సాథి పై వెనక్కి తగ్గింది. ఇదే సమయంలో భారత నియంత్రణ వ్యవస్థలో అుశ్చితి పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఏడాది ల్యాప్‌టాప్ దిగుమతుల లైసెన్సింగ్ విధాన్ను పరిశ్రమ వ్యతిరేకత నేపథ్యంలో ప్రభుత్వం ఉపసంహరించుకోవడం తరువాత ఇది రెండవ ప్రధాన అంశం వెనక్కి వెళ్లడం. ప్రభావంపై సరైన విశ్లేషణ లేకుండా ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవడం ఆందోళనకరము నిపుణులు చెబుతున్నారు. ప్రీ-ఇన్‌స్టాలేషన్ ఆదేశం ఉపసంహరించుకున్నప్పటికీ, కొత్త టెలికాం సైబర్ సెక్యూరిటీ నిబంధనల కింద డిఓటి అధికారాల పరిమితి, ఏఐ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ యూుట్ పాత్ర, మరియు భద్రతగోప్యత మధ్య సమతుల్యత వంటి సమస్యలపై చర్చ కొనసాగుతోంది. సంచార్ సాథి వివాదం, పౌరుల ఫోన్లలో తప్పుసరి ప్రభుత్వ యాప్‌లపై ప్రజల ప్రతిఘటనకు ఒక ముఖ్య ఉదాహరణగా నిలిచింది. ఈ వివాదం ఇక్కడితో ముగిసిందా అన్న ఆలోచన ఉపయోగదారులను ఇంకా సంకోచ స్థితి ఎదుర్కుంటున్నారు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# శాంతి పరిరక్షణే భారత్ ధ్యేయం



ఇజ్రాయెల్, భారత్ రెండు దేశాల సంబంధాలలో పురోగతి కుపిస్తోంది. రెండు కూడ ఉగ్ర బాధిత దేశాలే. రెండిటి లక్ష్యం శాంతి. భారత్ ఎప్పుడు శాంతి కి మొగ్గు చూపుతుంది. అందును బట్టే నె తన్యాహు, మోదీ పట్ల మొగ్గు చూపారు. ఇక్కడ ఇజ్రాయెల్ గురించి టుకీగా... ఇజ్రాయెల్ పశ్చిమ ఆసియా దేశం. ఇది గణతంత్ర రాజ్యం కూడ. ఇజ్రాయెల్ కు చుట్టుప్రక్కలా అరబ్బు దేశాలు ఉన్నాయి.. ఇజ్రాయెల్ 1948, మే 15 న ఏర్పడిన యూదు దేశం. రాజధాని జెరూసలేం. కరెన్సీ షేకేల్, బాష హిబ్రు, మతం అరబిక్, యూదు మతం. ఇజ్రాయెల్ ప్రజలు కష్టించే తత్వం కలవారు. అందుకే వారు తమ స్వశక్తి తొ ఎవరి ప్రమేయం, ఆధారం లేకుండా ఎడారి ప్రాంత్ను నందనోద్యమంగా మార్చారు. ప్రజల కృషితోనే ఈ దేశం వ్యవసాయకంగా కొత్త పుంతలు తొక్కింది. పారిశ్రామికంగా కూడ ఈ దేశం అభివృద్ధి చెందింది. ఎగుమతులలో వజ్రాలు, వస్త్రాలు, యంత్ర పరికరాలు, నిమ్మజాతి ఫలాలు మొదలైనవి. దిగుమతులలో ఆహార ధాన్యలు, ఇనుము ఉక్కు ప్రధానమయినవి.చాలా వరకు వ్యవసాయంలో మనం ఇజ్రాయెల్ సహకారం తీసుకున్నాం. ఇజ్రాయెల్ వాసులు చేసే కృషి మన భారతీయులను ఆకర్శించింది.. అయితే సంబంధాలు ఈమధ్యనే బలపడుతున్నాయి. రెండు దేశాలు ఉగ్ర వాదం బారిన పడినవే. పహల్గం సంఘటన ఇజ్రాయెల్ అధినేతను కూడ కలవరపరచింది. గాజ లో జరుగుతున్న మా రణహోమం భారత్ చూసి నిరసన వ్యక్తం చేసిందిఉగ్రవాదం ఏ రూపం లో ఉన్న సహించము ఇరు దేశాల నేతలు ఫోన్లో సంభాషించారు. గాజ లో శాంతికి భారత్ పూర్తిగా మద్దతు పలికింది.. రెండు దేశాల నాయకులు ముఖాముఖిగా సమావేశం జరపాలు ఇజ్రాయెల్ విదేశీ మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ఉగ్ర రూపాన్ను కూకటి వేళ్ళతో పెకిలిస్తాము మోదీ నొక్కి చెప్పారు. ఉగ్రవాదాన్ని ఇద్దరూ ఎక్కభిప్రాయం తొ ఖండించారు. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం కావాలు వాంచించారు.

ప్రాంతీయ, ద్వయి పాక్షిక కీలక సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవాలు ఇరువురు నొక్కి చెప్పారు.ఇరువురి మధ్య సంబంధాలు దృడంగా మెరుగుపడాలు నెతన్యాహు కోరుతున్నారు. అందుకు భారత్ పర్యటనకు వెళ్లాలు కృత నిశ్చయం తొ ఉన్నట్లు నెతన్యాహుచెప్పడం గమనార్హం.తన భారత్ పర్యటనలో స్వేచ్ఛా, వాణిజ్యం పై సంతకాలు చేయాలు సుముఖత వ్యక్తం చేశాడు. ఈ దిశలో భారత్ లో నెతన్యాహు పర్యటన పై ఆసక్తి నెలకొంది. నె తన్యాహు పర్యటనను భారత్ స్వాగతించింది. భారత్ లో ఇజ్రాయెల్ ప్రధాని పర్యటన కచ్చితము ఇజ్రాయెల్ పి. యం. ఓ గురువారం తెలియచేసింది. పశ్చిమ ఆసియాలో భారత్, ఇజ్రాయెల్ దేశాల బంధం దృఢము కావాలు కోరుకుందాం.

**కనుమ ఎల్లారెడ్డి 9391523027.**




# తిరువనంతపురం కార్పొరేషన్‌పై కాషాయ జెండా

● అనూహ్యంగా ఎన్‌డిఏ పార్టీల విజయం ● కేరళలో వామపక్ష పార్టీలకు ఎదురుదెబ్బ
● 45 ఏళ్ల తరువాత తిరువనంతపురంలో ఓటమి ● ఇది కేరళ రాజకీయాల్లో కీలక మపన్న మోడీ

తిరువనంతపురం : కేరళలోని తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఎన్‌డీఏ విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం కీలక వ్యాఖ్యచేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక కీలక మప్మ అని అభివర్ణించారు. ఈ అద్భుత విజయాన్ని సాధించినందుకు ఆయన కేరళ బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతతెలిపారు. బీజేపీ కార్యకర్తలే పార్టీకి బలం అని, వారందరి పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు. నిధన్య వాదాతిరువనంతపురం. ఈ కార్పొరేషన్‌లో బీజేపీ, ఎన్‌డీఏలకు లభించిన తీర్పు కేరళ రాజకీయాల్లో కీలక మపు. కేరళ అభివృద్ధి ఆకాంక్షలను బీజేపీ మాత్రమే నెరవేర్చగలదని ప్రజవిశ్వసించారు. అందుకే మా పార్టీ ఈ నగరం అభివృద్ధికి కృషి చేస్తుంది. ప్రజల జీవన సౌలభ్యాన్ని మరింత పెంచుతుంది. కేరళలో తరతరాగా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ విజయాన్ని వాస్తవరూపంలోకి తెచ్చిన కార్యకర్తల కృషిని, పోరాటాలను గుర్తుంచుకోవాల్సిన రోజు ప్రధాని మోదీ, ఎక్స్ పోస్ట్

బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ : కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్ విజయం సాధించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ప్రశంసకురిపించారు. అదే సమయంలో తన తిరువనంతపురం నియోజకవర్గంలో బీజేపీ చారిత్రక విజయం సాధించినందుకు అభినందనతెలియజేశారు. అంతేకాదు ప్రజాస్వామ్యంలో ఉన్న సౌందర్యం (బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ) ఇదే అని అభివర్ణించారు. ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టిన శశిథరూర్, కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్‌నకు వచ్చిన తీర్పునైనా, లేదా తన నియోజకవర్గమైన తిరువనంతపురంలో బీజేపీకి వచ్చిన తీర్పునైనా, ప్రజల తీర్పును గౌరవించాల్సిందేనన్ని అన్నారు.

వామపక్ష పార్టీలకు ఎదురుదెబ్బ : మరోవైపు చూస్తే, ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి వామపక్ష పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. అందుకంటే గత 45 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న తిరువనంతపురం కార్పొరేషన్‌ను కోల్పోయింది.

కాంగ్రెస్ హవా : వాస్తవానికి కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ మంచి పనితీరు కనబరుస్తోంది. ఈ నేపథ్యంలో కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ శనివారం కీలక వ్యాఖ్యచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ప్రజతిరస్కరించడాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఈ వారం ప్రారంభంలో కేరళ స్థానిక సంస్థల ఎన్నికరెండు దశల్లో జరిగాయి. అయితే ప్రస్తుతమున్న ట్రెండ్ ప్రకారం, ఎల్‌డీఎఫ్ కంటే యూడీఎఫ్ ఎక్కువ గ్రామ పంచాయితీ, బ్లాక్ పంచాయితీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లలో ఆధిక్యంలో ఉన్నట్లు త్తోంది. మరోవైపు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అధికార ఎల్‌డీఎఫ్‌పై విమర్శగుప్పించారు. అయ్యప్ప ఆలయంలోని బంగారు తాపడాలకు నష్టం కలగడానికి కారణమైన వారిని ప్రజతొలగించడం ప్రారంభించారని, ఈ ఎన్నికల ఫలితాదాన్ని సూచిస్తున్నాయని అన్నారు. సీపీఐ(ఎం), ఎఫ్‌డీఎఫ్‌ల కంచుకోటలో కూడా యూడీఎఫ్



విజయాసాధించిందని ఆయన అన్నారు. అయితే అయ్యప్ప స్వామి బంగారం కేసులో బీజేపీ నీచమైన ఆట ఆడిందని ఆరోపించారు. సీపీఐ(ఎం) బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయాకేవలం తాత్కాలికమైనవని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు మాత్రమే కాంగ్రెస్‌కు లభించాయని బీజేపీ నేత చంద్రశేఖర్ అన్నారు.

## పని చేయకుండానే ప్రధాని కావాలనుకుంటున్నారు

రాహుల్‌పై పంజాబ్ సీఎం విమర్శ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు మాజీ క్రికెటర్ నవ్‌జోత్ సింగ్ సిద్ధూలపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఇద్దరు నేతల్లో ఒకే విధమైన సమస్య ఉందన్నారు. వీరు క్షేత్రస్థాయిలో పనిచేయకున్నా ఉన్నత స్థాయి పదవుల కోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. నన్ను ప్రధానమంత్రి చేయండి.. ప్రజల కోసం ఏదో ఒకటి చేస్తా అని రాహుల్ గాంధీ చెబుతుంటారు. కానీ, ముందు మీరు ఏదో ఒకటి చేయండి.. అప్పుడు మిమ్మల్ని ప్రధానిని చేస్తామని ప్రజఆయన్ను ప్రశ్నిస్తున్నారు. నవ్‌జోత్ సింగ్ సిద్ధూతోనూ ఇదే సమస్య. తనను సీఎం చేస్తే పంజాబ్ కోసం ఏదో ఒకటి చేస్తానని అంటున్నార్ణు అని భగవంత్ మాన్ పేర్కొన్నారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సిద్ధూ మంత్రిగా ఉన్నప్పటికీ.. ప్రజా సంక్షేమం కోసం ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి మాన్ ఆరోపించారు. ఆ తర్వాత కీలక మంత్రిత్వ శాఖను అప్పగించినప్పటికీ బాధ్యతసరిగ్గా నెరవేర్చలేదని విమర్శించారు. దాదాపు ఆరు నెలల పాటు ఆయన శాఖకు చెందిన దస్త్రాలపై సంతకాచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అమరీందర్ సింగ్ చెప్పిన విషయాన్ని మాన్ గుర్తుచేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్ధూను కాంగ్రెస్ ప్రకటిస్తే రాజకీయాల్లో చురుగ్గా పాల్గంటారని ఆయన సతీమణి నవ్‌జోత్ కౌర్ సిద్ధూ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. ఏ పార్టీకి నిధుసమకూర్చేందుకు తమ వద్ద డబ్బుల్లేవని, తాము అధికారంలోకి వస్తే మాత్రం పంజాబ్‌ను బంగారు రాష్ట్రంగా మారుస్తామని ఆమె చెప్పిన నేపథ్యంలో మాన్ ఈ విమర్శచేశారు.

# రష్యా-ఉక్రెయిన్ పోరు ముదిరితే మూడో ప్రపంచ యుద్ధమే



● రెండు దేశాల మధ్య శాంతి స్థాపన కోసం ప్రయత్నిస్తున్నామన్న ట్రంప్ ● క్రిస్మస్‌కు ముందు ఒప్పందం కావాలన్న ట్రంప్?
● డొనెత్స్క్ నుంచి వెనక్కి వెళ్లాలని అమెరికా ఒత్తిడి? ● ప్రపంచ శాంతికి పెరుగుతున్న ఆందోళన

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులపై మరోసారి స్పందించారు. యుద్ధం ఇంకా కొనసాగితే ప్రపంచ స్థాయి ఘర్షణలకు దారితీయవచ్చని హెచ్చరించారు. ఇలాంటి సంగతుచివరికి మూడో ప్రపంచ యుద్ధాలకు దారి తీస్తాయని, ఇది ఎవరూ కోరుకోని పరిణామని ట్రంప్ స్పష్టం చేశారు.
వైట్ హౌస్‌లో ఒక కీలక నిర్ణయం ప్రకటించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ట్రంప్, గత నెలలోనే 25వేల మంది, అందులో ఎక్కువ మంది సైనికులే మరణించిన విషయాన్ని వెల్లడించారు. 25వేల మంది చనిపోయారు. ఎక్కువగా సైనికులే. కొన్ని ప్రాంతాల్లో సాధారణ ప్రజలపై కూడా బాంబుపడ్డాయి. ఈ రక్తపాతం ఆగాలి. యుద్ధం ఆగిపోయేలా మేము బాగా కృషి చేస్తున్నాం అని చెప్పారు.
ఇదే విషయాన్ని వైట్ హౌస్ ప్రెస్ కార్యదర్శి క్యారొలిన్ లెవిట్ కూడా పునరుద్ఘాటించారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ముగిసే దిశగా పురోగతి లేకపోవడంతో అధ్యక్షుడు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రెసిడెంట్ ఇప్పటి వరకూ జరిగిన పదేపదే చర్చలతో విసిగిపోయారు. ఫలితం లేకుండా మాటమాట్లాడటానికి ఆయన సిద్ధంగా లేరు. యుద్ధం ముగియాలంటే చర్యకావాలి, మాటకాదు అని లెవిట్ అన్నారు. అమెరికా మధ్యవర్తిత్వంతో శాంతి చర్చపురోగమించేందుకు ట్రంప్ స్వయంగా యూరప్ నాయకులతో మాట్లాడుతున్నారని వెల్లడించారు. అలాగే ప్రత్యేక దౌత్య ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ బృందం కూడా రెండు దేశాల ప్రతినిధులతో నిరంతరం మాట్లాడుతున్నట్లు చెప్పారు.
ఇదే సమయంలో, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్స్కీ చేసిన వ్యాఖ్య అంతర్జాతీయంగా దృష్టిని ఆకర్షించాయి. అమెరికా, డొనెత్స్క్ ప్రాంతం నుంచి ఉక్రెయిన్ దళావెనక్కి వెళ్లేలా ఒత్తిడి తెస్తోందని ఆయన అన్నారు. ఆ ప్రాంతాన్ని ఫ్రీ ఎకనామిక్ జోన్‌గా మార్చాలని వాషింగ్టన్ సూచిస్తోందని తెలిపారు. ఈ ప్రాంతంపై రష్యా ఆధిపత్యం కోసం కృషి చేస్తోంది. జెలెన్స్కీ మాట్లాడుతూ, నిమేము అమెరికాకు 20 పాయింట్ల ప్రతిపాదన పంపాం. భద్రతా హామీ, ఉక్రెయిన్ పునర్నిర్మాణం వంటి అంశాలపై చర్చకొనసాగుతున్నాయి. ఏ భూభాగం విడిచిపెట్టాలన్నా, అది ఉక్రెయిన్ ప్రజలే రిఫరెండం ద్వారా నిర్ణయించాలి అని స్పష్టం చేశారు.
అల్ జజీరా నివేదిక ప్రకారం, ఉక్రెయిన్- రష్యా మధ్య శాంతి ఒప్పందం త్వరగా కుదరకపోవడంతో అమెరికా నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ట్రంప్ ఈ ఏడాది క్రిస్మస్‌కి ముందే ఏదో ఒక ఒప్పందం కుదరాలని కోరుతున్నారనే వార్తా ఉన్నాయి.
యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా ముందుగా ఇచ్చిన ముసాయిదా ప్రణాళిక రష్యాకు అనుకూలంగా ఉందని వచ్చిన విమర్శల నేపథ్యంలో, అదే ప్రణాళికను సవరించారని సమాచారం. అయితే ఈ సవరించిన 20 పాయింట్ల శాంతి ఫ్రేమ్‌వర్క్ వివరాపూర్తి స్థాయిలో బయటకు రాలేదు. జెలెన్స్కీ ప్రకారం, ఇంకా ప్రధాన విభేదాడొనెత్స్క్ నియంత్రణపైనే కొనసాగుతున్నాయి. అలాగే ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న జపోరిజియా అణు విద్యుత్ కేంద్ర భవిష్యత్తు పాలనపై కూడా అభిప్రాయాకలసి రావడం లేదన్నారు.
రష్యా ఉక్రెయిన్ యుద్ధం నాగో ఏడాదిలోకి ప్రవేశించినప్పటికీ పరిష్కారం కనిపించకపోవడం పెద్ద ఆందోళనకు కారణమైంది. యూరప్ భద్రత, ఇంధన సరఫరాల వంటి కీలక అంశాకూడా ఈ యుద్ధంపై ఆధారపడి ఉన్నాయి. మరోవైపు, భారీ ప్రాణ నష్టం, లక్షలాది మంది నిరాశ్రయులైపోవడం వంటి పరిణామాప్రపంచ దేశాల ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి.

## మారువేషంలో మచాడో

రహస్యంగా వెనెజువెలా నుంచి నార్వేకు!



వెనుజులా : వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడో అజ్ఞాతం వీడి ఇటీవల బయట కనిపించిన సంగతి తెలిసిందే. ప్రతిష్ఠాత్మక నోబెల్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరు కాకున్నప్పటికీ.. నార్వేలోని ఓ హోటల్ వద్ద ప్రత్యక్షమై అభిమానులతో సహా అందర్నీ ఆశ్చర్యపరిచారు. దీంతో వెనెజువెలా నుంచి ఆమె ఎలా వచ్చారనే విషయం చర్చనీయాంశమైంది. అయితే, ఆమెను తరలించేందుకు అమెరికాకు చెందిన మాజీ సైనిక నిపుణుఓ రహస్య ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడైంది. వేషం మార్చి, పడవల్లో ఓ ప్రాంతానికి తీసుకెళ్లి.. అక్కడ నుంచి తరలించినట్లు తెలిసింది.
ఆపరేషన్ గోల్డెన్ డైనమైట్..
వెనెజువెలాలో నిషేధాన్ని ఎదుర్కొంటున్న మచాడో.. బయటకు వస్తే అధికారులఅరెస్టు చేస్తారనే భయంతో అజ్ఞాతంలోనే ఉంటున్నారు. అయితే, నోబెల్ శాంతి బహుమతి (చీశీఎవశ్రీ ూమీుఎవ ూతీఱఓవ) పొందిన ఆమె.. దాన్ని ఎలాగైనా స్వీకరించాలని నిశ్చయించుకున్నారు. ఇందుకోసం నార్వే వెళ్లాలనుకున్నారు. ఇందుకు సాయం కోసం అమెరికా మాజీ సైనికాధికారుల నేతృత్వంలో నడుస్తున్న గ్రే బుల్ రెస్క్యూ ఫౌండేషన్‌ను సంప్రదించారు. ఆ సంస్థ చీఫ్ బ్రెయాన్ స్టైర్న్ ఇందుకు అంగీకరించి కార్యాచరణ రూపొందించారు. ూఆపరేషన్ గోల్డెన్ డైనమైట్ణ్ చేపట్టి విజయవంతంగా ఆమెను గమ్యానికి చేర్చారు. డైనమైట్‌ను కనుగొన్న అల్ఫ్రెడ్ నోబెల్‌కు గుర్తుగా ఆపరేషన్‌కు ఈ పేరును ఎంచుకున్నట్లు బ్రెయాన్ స్టైర్న్ చెప్పారు.
సముద్ర మార్గంలో..
వెనెజువెలా రాజధాని కారకస్ నుంచి విదేశాలకు తీసుకెళ్లేందుకు సముద్ర మార్గాన్ని ఎంచుకున్న బ్రెయాన్ బృందం.. చేపల పడవలను ఉపయోగించింది. అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో ఆ సమయంలో పది మీటర్ల మేర అలఎగసిపడుతున్నాయి. తీవ్ర చలి, పూర్తి చీకటిలోనే ప్రయాణం. కమ్యూనికేషన్ల కోసం ఫ్లాష్‌లైట్ వినియోగించారు. అత్యంత భయానక వాతావరణంలో ప్రయాణం కొనసాగింది. రెండు పడవలను మార్చి కరేబియన్ తీరానికి చేర్చినట్లు తెలిసింది.
వేషం మార్చి..
మచాడోను గుర్తుపట్టకుండా ఉంచేందుకు పజాగ్రత్తతీసుకున్నారు. భద్రతాదళాల తనిఖీ, అరెస్టు నుంచి తప్పించేందుకు ఆమె వేషం మార్చారు. విగ్గు ధరించారు. ఆయా చెక్‌పోస్టుల్లో డిజిటల్ ఆనవాళ్లు దొరక్కుండా జాగ్రత్త పడ్డారు. ఫోన్ ద్వారా ఆమెను ట్రేస్ చేయకుండా చర్యతీసుకున్నారు. ఓ సురక్షిత ప్రాంతానికి చేరుకున్న అనంతరం ప్రత్యేక విమానంలో గమ్యానికి చేర్చారు. మొత్తంగా నార్వేకు తరలించేందుకు దాదాపు మూడు రోజుల సమయం పట్టినట్లు సమాచారం.
సాయం చేసిన వారికీ తెలియకుండా..
కారకస్ నుంచి మచాడోను బయటకు తీసుకెళ్లేందుకు ఇదే మొదటి ప్రయత్నం కాదని, గతంలోనూ ప్రయత్నాజరిగినట్లు తెలిసింది. నార్వేకు తరలించేందుకు మచాడో బృందం బ్రెయాన్ స్టైర్న్‌ను డిసెంబర్ ప్రారంభంలో సంప్రదించగా.. ఆయన పమార్గాలను అన్వేషించారు. చివరకు సముద్ర మార్గాన్ని ఎంచుకున్నారు. కారకస్ భద్రతా దళాల కంట పడకుండా ఉండేందుకు ఇదే ఉత్తమ మార్గమని భావించామని స్టైర్న్ వెల్లడించారు. కొన్ని సార్లు అనధికార ఆపరేషన్లు చేపడతామని, ఇందుకు సాయం చేసిన స్థానికుల వివరాబయటకు రాకుండా పూర్తి జాగ్రత్తతీసుకుంటామన్నారు. ఒక్కోసారి ఆపరేషన్‌లో భాగమైన విషయం.. సాయం చేసిన వారికీ తెలియదన్నారు. గతేడాది జులైలో జరిగిన వెనెజువెలా అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకజరిగాయని అక్కడి విపక్షాఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అధ్యక్షుడు నికోలస్ మదురో అక్రమ మార్గంలో అధికారాన్ని చేపట్టారన్న ఆరోపణలతో మచాడో నిషేధానికి గురయ్యారు. దీంతో కొంతకాలంగా అజ్ఞాతంలో ఉండిపోయారు. ఈ క్రమంలోనే దేశంలో ప్రజాస్వామ్యం, శాంతి స్థాపన కోసం కృషి చేస్తున్న ఆమెను నోబెల్ శాంతి బహుమతి-2025 వరించింది. వెనెజువెలా నుంచి తప్పించుకొని నార్వేకు చేరుకోవడం ఆలస్యం కావడంతో.. మచాడో తరపున ఆమె కుమార్తె ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

# జెన్ జెడ్ నిరసనలతో కుప్పకూలిన మరో ప్రభుత్వం

### రాజీనామా చేసిన బల్గేరియా ప్రధాని



బల్గేరియా : బల్గేరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో పెరిగిన అవినీతి ఆరోపణలు, దేశవ్యాప్త నిరసనల కారణంగా ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం రాజీనామా చేసింది. ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో ఓటింగ్ జరగడాకి ముందే.. నిరసనకారుల గళ్ళు గౌరవిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. ముఖ్యంగా జనవరి 1న బల్గేరియా యూరోజోన్‌లో చేరేందుకు కేవలం 20 రోజులు మాత్రమే ఉన్న కీలక తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం దేశ రాజకీయాల్లో అనూహ్య మలుపుగా మారింది.
బల్గేరియాలో జెన్ జెడ్ సాగించిన అవినీతి వ్యతిరేక ఆందోళనల ధాటికి ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పతనమైంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా పూర్తి కాకముందే.. తమ ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని గురువారం ప్రకటించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగడాకి కొద్దిసేపటి ముందే ఆయన ఈ కీలక నిర్ణయ్నా వెల్లడించారు.
**ఆందోళనలకు కారణాలివే..!**
బల్గేరియాలో అవినీతికి వ్యతిరేకంగా వేలాది మంది యువజనులు బుధవారం దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు నిర్వహించారు. ఈ నిరసనలకు ప్రధాన కారణం ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్. ఈ బడ్జెట్ అవినీతి కప్పిపుచ్చేందుకు రూపొందించిందు యువతరం తీవ్రంగా మండిపడింది. ఈ ముసాయిదాపై ఆగ్రహించిన నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం గత వారం ఈ ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు ఏ మాత్రం చల్లారలేదు. యువతరం అవినీతి, పాలన లోపాలపై నిరసన కొనసాగించడంతో.. జెలియాజ్‌కోవ్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీవ్రమైంది.
ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మాన్ని ప్రతిపక్షం ప్రవేశ పెట్టడం, దేశవ్యాప్త నిరసనలతో ప్రజాగ్రహం పెరగడంతో ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్.. అధికార పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం అనంతరం ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రాజీనామా చేయడమే సరైన నిర్ణయము ప్రకటిస్తూ.. గురువారం తన రాజీనామాను సమర్పించారు. ఈ పరిణామం బల్గేరియా రాజకీయాల్లో అస్థిరతకు దారి తీసింది. పూర్తిస్థాయి ప్రజాదరణ ఉన్న ప్రభుత్వం ఏడాది కూడా పూర్తి చేయకుండానే కూలిపోవడంతో.. దేశంలో ఆకస్మిక ఎ్నకలు అవార్యం కానున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.
**2020 నుంచి ఇప్పటి వరకు 7 సార్లు ఎ్నకలు :** 2020లో బయికో బోరిస్సోవ్ ప్రభుత్వాన్ని అవినీతి వ్యతిరేక నిరసనలు కూల్చినప్పటి నుంచి దేశంలో ఏడు ఎ్నకలు జరిగాయి. ఈసారి రాజీనామా చేయకముందు కూడా జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఐదు అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొని గట్టెక్కింది. రాజీనామా తర్వాత కూడా మంత్రులు కొత్త మంత్రివర్గం ఎ్నకయ్యే వరకు తమ పాత్రలను కొనసాగిస్తారు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.

# చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్

● అందులో భారతీయులతో సహా 18 మంది సిబ్బంది ● గల్ఫ్ ఆఫ్ ఒమన్లో నౌకను సీజ్ చేసిన ఇరాన్



న్యూఢిల్లీ : గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయులతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థాక మీడియా వెల్లడించింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారు, అందుకే నౌకలోి నావిగేషన్ వ్యవస్థల్నుంటినీ నిలిపివేశారు ఇరాన్ మీడియా వెల్లడించింది.
గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసింది. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైకులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్లో వెళ్లి షిప్పై దిగారు. ఆయుధాలతో షిప్ సిబ్బంది చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయి అన్నారు. అది జరిగిన రెండు రోజులకే ఇరాన్ ఈ నౌకను సీజ్ చేసింది.
ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీంలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల బారెళ్ల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌ఎన్‌జీ) రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్‌ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.

# యూపీ, బంగాల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

● దేశవ్యాప్తంగా మెంబర్‌షిప్ డ్రైవ్ చేపడతాం ● బిహార్‌తో పాటు మిగతా రాష్ట్రాలకు జేజేడీ విస్తరణ
● జేజేడీ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ వెల్లడి



లక్నో : జనశక్తి జనతా దళ్ (జేజేడీ) జాతీయ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్ శనివారం కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ రానున్న ఉత్తరప్రదేశ్, బంగాల్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహకంగా తమ పార్టీ ఇప్పటికే దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. నిమా పార్టీ 2026లో జరిగే బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో, 2027లో జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుంది. దేశవ్యాప్తంగా పార్టీని విస్తరించడమే మా లక్ష్యం. ప్రస్తుతం బిహార్‌లోని ప్రతిపక్షం చాలా బలహీనంగా ఉంది. అందుకే నేను ప్రజల సమస్యలను బలంగా లేవనెత్తుతాను. ప్రజల సమస్యలను వినడానికి త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తాను. అని జేజేడీ జాతీయ అధ్యక్షుడు
- తేజ్ ప్రతాప్ యాదవ్, అన్నారు.
దేశవ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు!
ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జేజేడీ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. స్వయంగా తేజ్ ప్రతాప్ యాదవ్ మహువా అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారు. అయితే ఈ పరాజయం వల్ల తానేమీ నిరుత్సాహపడలేదని తేజ్ ప్రతాప్ చెప్పారు. నిప్రజాస్వామ్యంలో గెపు, ఓటముఓ భాగం. నేను ఏ మాత్రం నిరుత్సాహపడలేదు. నేను గతంలో కంటే ఇప్పుడు రాజకీయాల్లో మరింత చురుగ్గా ఉన్నాను. జేజేడీ కేవలం బిహార్‌లోనే కాదు, అనేక రాష్ట్రాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తరిస్తోంది. ఇందుకోసం నేను కూడా వ్యక్తిగతంగా వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నాను. వాస్తవానికి ఈ కార్యక్రమం అనేది దళితు, అణగారిన వర్గా, వెనుకబడిన వర్గాల గొంతుకగా మారుతుంది. వారి హక్కుల కోసం పోరాడి, బిహార్‌లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తుంది అని తేజ్ ప్రతాప్ యాదవ్ అన్నారు. ప్రస్తుతం తమ పార్టీలోకి, ఇతర పార్టీలకు చెందిన పురు నాయకచేరుతున్నారని, తమది జాతీయ స్థాయి పార్టీ అని తేజ్ ప్రతాప్ పేర్కొన్నారు. అంతేకాదు దిల్లీలో తమ పార్టీ జాతీయ అధికార ప్రతినిధిని కూడా నియమించినట్లు తెలిపారు. ఓ ప్రొఫెసర్ ఈ బాధ్యతస్వీకరించారని పేర్కొన్నారు. తమ పార్టీ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన చెప్పారు. మీడియాతో మాట్లాడుతూ, తన సోదరుడు, బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి అయిన తేజస్వి యాదవ్‌పై పరోక్షంగా విమర్శగుప్పించారు. కొంత మంది ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత స్తబ్ధుగా ఉండిపోతారు. కానీ నేను చురుగ్గా ఉంటూ మా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాను అని అన్నారు.
ఇదీ బ్యాక్‌గ్రౌండ్ : అనుష్క యాదవ్ కేసు తర్వాత తేజ్ ప్రతాప్ యాదవ్‌ను లాలూ ప్రసాద్ యాదవ్ తన కుటుంబం నుంచి బయటకు పంపించేశారు. ఆర్‌జేడీ పార్టీ నుంచి కూడా సస్పెండ్ చేశారు. దీనితో ఆయన సొంత పార్టీ పెట్టుకున్నారు. వీవీఐపీ పార్టీతో సహా పపార్టీలతో పొత్తు పెట్టుకుని ఈ ఏడాది జరిగిన బిహార్ ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఆయనకు ఘోర ఓటమి తప్పలేదు.


## ఇలాంటి అబ్బాయిలకు గుణపాఠం నేర్పించాల్సిందే

● ముంబయి హిట్‌అండ్‌రన్ ఘటనలో నిందితుడు మిహిర్ షాకు బెయిల్‌రో
● పిటీష న్ తిరస్కరించిన అత్యున్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : ముంబయిలో గతేడాది జరిగిన హిట్‌అండ్‌రన్ కేసులో నిందితుడు మిహిర్ షా దాఖచేసిన బెయిల్ అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. చేసిన నేరానికి గానూ కొన్ని రోజుల పాటు జైల్లో ఉండాల్సిందేనని, ఇలాంటి అబ్బాయిలకు గుణపాఠం నేర్పించాల్సిందేనని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. నిందితుడు మిహిర్ షా గత ఏడాది జులైలో వర్లీ ప్రాంతంలో మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందువెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. ఈ ఘటనలో మహిళ మృతి చెందగా ఆమె భర్తకు తీవ్ర గాయలయ్యాయి. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యచేసింది. ప్రమాదం జరిగిన తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. కాబట్టి కొంతకాలం అతడిని లోపలే ఉండనివ్వండి. ఇలాంటి అబ్బాయిలకు గుణపాఠం నేర్పాల్సి ఉంటుంది అని ధర్మాసనం శుక్రవారం పేర్కొంది. నిందితుడు ధనిక కుటుంబానికి చెందినవాడని, అతని తండ్రి ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన ఫ్యాక్షన్‌తో సంబంధం కలిగి ఉన్నాడనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంది. బైక్‌పై వెళ్తున్న వారిని అతివేగంగా కారుతో ఢీకొట్టడమే కాకుండా ఘటనాస్థలి నుంచి పరారయ్యాడని పేర్కొంది.

# పేరు మార్చితే ఖర్చు తప్ప ఏం లాభం? అసలు ఆ అవసరమేంటి?: ప్రియాంక గాంధీ



ఉపాధి హామీ పథకం పేరు మార్చడం వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనమేంటని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చడం వల్ల డబ్బులు ఖర్చు తప్ప మరే ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించి పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఆ కార్యక్రమం ఎన్నో ఏళ్లుగా అమల్లో ఉందని గుర్తు చేసారు. కానీ ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏంటో తనకు అర్థం కావట్లేదని అన్నారు. పథకం పేరు మార్చడం వల్ల కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేరు మార్చాల్సి వస్తుందని చెప్పారు. ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు.
పేర్లు మార్చడంలో మోదీ ప్రభుత్వం మాస్టర్!
అయితే పథకాల పేర్లు మార్చడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మాస్టర్ అని కాంగ్రెస్ కమ్యూనికేషన్ విభాగం ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఆ చర్యలు తీసుకోవడానికి మహాత్మా గాంధీ పేరులో ఉన్న తప్పు ఏమిటి అని ప్రశ్నించారు. నిర్మల్ భారత్ అభియాన్‌ను స్వచ్ఛ భారత్ అభియాన్‌గా, గ్రామీణ ఎల్‌పీజీ పంపిణీ కార్యక్రమాన్ని ఉజ్వలగా పేరు మార్చారు. రీ-ప్యాకేజింగ్, బ్రాండింగ్‌లో వారు నిపుణులు అని ఆయన అన్నారు. వారు పండిట్ నెహ్రూను ద్వేషిస్తారు, కానీ వారు మహాత్మా గాంధీని కూడా ద్వేషిస్తున్నట్లు అనిపిస్తుంది. మహాత్మా గాంధీ అనే పేరులో తప్పేముంది? మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఎందుకు మార్చాలి? అని రమేశ్ ప్రశ్నించారు.
ఘనత కోసమే పేరు మార్పా?
ఒకప్పుడు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను వైఫల్యానికి చిహ్నం అని పిలిచిన ప్రధాని, ఇప్పుడు పథకానికి ఘనత దక్కించుకోవడానికి దాని పేరు మారుస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. పేరు మార్పు చర్య పథకానికి ఉద్దేశపూర్వకంగా చేస్తున్న నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చడానికి చేసే ఒక పైపై మార్పు తప్ప మరొకటి కాదు అని వేణుగోపాల్ అన్నారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కార్మికులు అధిక వేతనాలు డిమాండ్ చేస్తున్నారని, అయితే కేంద్రం ఏటా ఆ పథకానికి కేటాయించే నిధులను తగ్గిస్తోందని తెలిపారు. బకాయిలు పేరుకుపోతూనే ఉన్నాయి. ఇది ఈ పథకానికి నెమ్మదిగా మూసివేయడానికి జాగ్రత్తగా పన్నిన వ్యూహంలా కనిపిస్తోంది. వాస్తవానికి, ఈ ప్రభుత్వానికి సంక్షేమాన్ని అందించాలనే ఉద్దేశం లేదు.




# ఒకే కుటుంబంలో నలుగురు అభ్యర్థుల గెలుపు

## మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర విజయాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గురువారం ముగిసిన తొలి దశ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో ప చోట్ల విచిత్ర ఘటన చోటుచేసుకున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఓ గ్రామంలో ఒకే కుటుంబం నుంచి సర్పంచ్, ముగ్గురు వార్డు సభ్యుగా నెగ్గి, పదవులను కైవసం చేసుకున్నారు. మరోచోట భార్య సర్పంచిగా, భర్త ఉప సర్పంచిగా పదవులను దక్కించికున్నారు. ప ప్రాంతాల్లో ఇద్దరు అభ్యర్థులకు సమానమైన ఓట్లు వచ్చిన వారూ ఉన్నారు. ఇలాంటి ఫలితా వచ్చిన వారు లాటరీతో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఫలితాల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి అనూహ్య ఘటనలెన్నో వెగు చూస్తున్నాయి. ఒకే ఇంటి నుంచి నగురు : సీతంపేట మాజీ సర్పంచి పోతినేని శివశంకర్ ఈసారి జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థిగా మళ్లీ సర్పంచి పదవికి పోటీ చేశారు. అతడి తల్లి జయమ్మ, తండ్రి ఇస్తారి, పిన్ని సావిత్రమ్మ కూడా వార్డు సభ్యుగా పోటీలో నిలిచారు. ఈ ముగ్గురూ ఏకగ్రీవ విజయం సాధించారు. సర్పంచి బరిలో ఉన్న శివశంకర్ 116 ఓట్ల మెజార్టీతో గెొందారు. తోడి కోడళ్లే ప్రత్యర్థులయ్యారు : జిల్లాలోని గడ్డంపల్లిలో ఈసారి జరిగిన పంచాయతీ ఎన్నిక తీవ్ర రసవత్తరంగా సాగాయి. ఇక్కడ ఒకే కుటుంబంలోని ఇద్దరు సొంత అన్నదమ్ముళ్ల భార్య (తోడి కోడళ్లు) సర్పంచి అభ్యర్థుగా బరిలో నిలబడ్డారు. అశోక్కుమార్ భార్య కృష్ణవేణి బీఆర్ఎస్ మద్దతుతో, వీరబాబు భార్య సమ్మక్కపై 104 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది.




**అతిపెద్ద గ్రామ పంచాయతీలో :** రాష్ట్రంలోనే అతిపెద్ద గ్రామపంచాయతీగా ఉన్న భద్రాచలంలో, పంచాయతీ ఎన్నిక కూడా నియోజక వర్గ ఎన్నికలను తలపించాయి. ఇక్కడ మొదటి విడతలో ఎన్నిక జరిగగా, ఫలితాల్లో ప విశేషా జరిగాయి. ఒకే ఇంటినుంచి ఇద్దరు అభ్యర్థు వేర్వేరు వార్డు స్థానాల్లో పోటీ చేశారు. అందులో ఒకరు గెలిచి, మరొకరు ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలపరచిన నర్రా రాము ఏడో వార్డులో ఓడిపోయారు. కానీ, అయిదో వార్డులో నిలిచిన ఆయన వదిన వాణి గెొందారు. 14వ వార్డులో ఏకంగా ఎనిమిది మంది పోటీ చేశారు. ఫలితాల్లో కాంగ్రెస్ మద్దతు కలిగిన తిరుపతిరావుకు, స్వతంత్ర అభ్యర్థి అశోక్కుమార్కు సమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో చిట్టీల మీద పేర్లు రాసి తీయగా స్వతంత్ర అభ్యర్థి అశోక్కుమార్ను అదృష్టం వరించింది.

**భార్యా భర్తలే సర్పంచి, ఉపసర్పంచి :** బోనక్ల గ్రామ పంచాయతీకి చెందిన బానోతు కొండ గత ఎన్నికల్లో 90 ఓట్ల తేడాతోనే ఓటమి చెందారు. ఈ దఫా ఎన్నికలకు సంబంధించి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో బానోతు కొండా తన భార్యను సర్పంచి బరిలో నిలబెట్టారు. తానూ వార్డు సభ్యుడిగా పోటీలో నిలిచారు. గురువారం వెడిన ఎన్నికల ఫలితాల్లో ఆయన భార్య ఏకంగా 963 ఓట్ల భారీ మెజార్టీతో గెొందారు. ఆయన కూడా విజయం సాధించడంతో ఉపసర్పంచిగా ఎన్నికయ్యారు. గిరిజన కుటుంబానికి చెందిన బానోతు కొండా ఓ తాపీమేస్త్రీ. ఈయన సీఐటీయూ, సీపీఎంలలో భవన నిర్మాణ సంఘం నాయకునిగా పనిచేశారు. గతంలో బోనక్ల జడ్పీటీసీ స్థానం ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వ్ కావడంతో సీపీఎం తరఫున పోటీ చేసి విజయం సాధించారు. గత పంచాయతీ ఎన్నికల తర్వాత సీపీఎం నుంచి బీఆర్ఎస్లోకి మారారు. తాను కల కన్న సర్పంచి పదవి తనకు రాకున్నా, ప్రస్తుతం తన భార్యను గెలిపించేందుకు ఎంతో శ్రమించారు.

# తలసాని నివాసానికి అఖిలేష్ యాదవ్

## స్వాగతం పలికిన తలసాని కుటుంబసభ్యులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ కు బీఆర్ఎస్ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్య ఘన స్వాగతం పలికారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ నగరానికి వచ్చిన అఖిలేష్ యాదవ్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన నివాసానికి ఆహ్వానించగా జూబ్లీహిల్స్ లోని తలసాని శ్రీనివాస్ నివాసానికి వచ్చారు. ఆతనికి తలసాని కటుంబసభ్య సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, స్వాగతం పలికారు. తన సోదరు, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే తలసాని పరిచయం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ రావు, పురు ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ నాయకు అఖిలేష్ యాదవ్ వెంట ఉన్నారు.

# కార్మిక సంక్షేమంలో ఎలాంటి రాజీ పడవద్దు

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపు
- సింగరేణి సంస్థ సుస్థిర మనుగడ కోసం తక్షణ చర్య
- బొగ్గు ధరల తగ్గింపు పైన, నాణ్యత పెంపుదల పైన దృష్టి సారించాలని ఆదేశం
- కొత్త బ్లాకు సాధించడానికి చొరవ చూపాలని సూచన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి సంస్థ సుస్థిర మనుగడ కోసం తక్షణ చర్య తీసుకోండని, కార్మిక సంక్షేమంలో ఎలాంటి రాజీ పడవద్దు అని అధికారులకు కేంద్ర బగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిపు నిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన శనివారం (డిసెంబర్ 13) సింగరేణి సంస్థపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. బగ్గు రంగంలో తాము కొన్ని సంస్కరణ తీసుకురాబోతున్నామని, ఇకపై ప్రభుత్వ సంస్థ పూర్తి అంకితభావంతో పనిచేస్తే తప్ప వాటిని ఎవరూ రక్షించలేరని శ్రీ జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన కార్మిక చట్టాలను అమలోకి తీసుకొచ్చామన్నారు. వీటిని పటిష్టంగా అమ చేయాలని సూచించారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చర్య తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కొత్త బ్లాకులను సాధించడం కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. సింగరేణి సంస్థ ప్రధాన వ్యాపకం బగ్గు ఉత్పత్తి కాబట్టి బగ్గు నాణ్యత ప్రమాణాల పెంపుదలకు వాషరీలను ఏర్పాటు చేయాలని, కొత్తగా వచ్చిన డ్రై వాషరీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. సింగరేణి భవిష్యత్ కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థకు సంబంధించిన ఆర్థిక పరిస్థితు భవిష్యత్తు వ్యూహాల పైన వివరించారు. అంశాల వారీగా ప సమస్యలపైన కేంద్ర బగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు బగ్గు శాఖ ఉన్నతాధికారు చర్చించారు. ఈ కార్యక్రమంలో బగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, తెలంగాణ ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, బగ్గు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్.కె. కస్సి, బగ్గు శాఖ వ్యక్తిగత కార్యదర్శి డా. పంకజ్ జైన్, బగ్గు శాఖ సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ బి.వీరా రెడ్డి, డెరెక్టర్ టెక్నికల్ బీరెంద్రకుమార్ ఠాకూర్, సిఎంపీడిఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్ నాగచారి తో పాటు సింగరేణి సంస్థ డైరెక్టర్ ఇంకా వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గన్నారు.

# రామేశ్వరం కేఫ్‌లో అఖిలేష్‌కు- కేటీఆర్ విందు

## కేఫ్ రుచులను ఆస్వాదిస్తూ పలు అంశాలపై ఇరువురు నేతల చర్చ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం నాడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధరామేశ్వరం కేఫ్లో మధ్యాహ్న భోజనం చేశారు. నగరంలో ఎంతో ఆదరణ పొందిన రామేశ్వరం కేఫ్ రుచుల గురించి, అక్కడ లభించే ప్రత్యేకమైన టిఫిన్స్ గురించి తెుకున్న అఖిలేష్ యాదవ్ ఆసక్తి కనబరచడంతో, కేటీఆర్ అక్కడే మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు. సరదాగా సాగిన ఈ విందులో ఇరువురు నేత దక్షిణాది రుచులను ఆస్వాదిస్తూనే.. ప రాజకీయ, సమకాలీన అంశాలపై కాసేపు ముచ్చటించారు. వీరి రాక సందర్భంగా రామేశ్వరం కేఫ్ యజమాని శరత్ ఇరువురు నేతలకు ఘన స్వాగతం పలికి తగిన ఏర్పాట్లు చేశారు. అక్కడి వంటకాలను రుచి చూసిన అఖిలేష్ యాదవ్.. వాటి నాణ్యతను, రుచిని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. హైదరాబాద్‌లోనూ రామేశ్వరం కేఫ్‌ను ఇంత విజయవంతంగా నడుపుతుండటం పట్ల యజమాని శరత్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు అఖిలేష్ యాదవ్ శుభాకాంక్ష తెలిపారు. రామేశ్వరం కేఫ్‌లో లంచ్ కార్యక్రమం ముగిసిన అనంతరం, అఖిలేష్ యాదవ్ మరియు కేటీఆర్ అక్కడి నుండి బయదేరి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు.

# 400 ఎకరాల కోసం ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు

## మాజీ మంత్రి హరీశ్‌రావుపై కవిత ఆరోపణ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురా, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత జిల్లాల పర్యటన జోరుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆమె బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ ఎమ్మెల్యేలపై విరుచుకుపడుతూ ముందుకెళ్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మాజీ మంత్రి హరీశ్ రావు పై కవిత చేసిన వ్యాఖ్య సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో కవిత మాట్లాడుతూ.. రెడ్డిపల్లి, చిప్పలతుర్తి, తుంకి ఈ మూడు గ్రామాల మధ్య హరీశ్ రావుకు చెందిన 400 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందన్నారు. ఈ క్రమంలోనే రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)తో భూముల వ్యా పెరిగేందుకు ఆ ఫామ్‌హౌస్ పక్కనుంచే పోయేలా అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. అక్కడ ఓ ఫైవ్ స్టార్ రిసార్టు కూడా నడుపుతున్నారనే విషయాన్ని బయటపెట్టారు. ప్రస్తుతం కవిత చేసిన ఆరోపణ నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. కాగా, మరోవైపు తెలంగాణ సర్కార్ హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40 కి.మీ. దూరంతో రెండు భాగాగా ఆర్ఆర్ఆర్ రోడ్డును నిర్మిస్తున్నారు.

ఇప్పటికే ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటుగా టెండర్లు కూడా పిలిచింది. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై హెచ్ఎండీఏ ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. వంద మీటర్ల వెడ్పతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల ఎనిమిది జిల్లాల మీదుగా వెళ్తుంది. ఈ నోటిఫికేషన్‌లో డిజిటల్ మ్యాప్‌తో పాటు, ఆర్ఆర్ఆర్ వెళ్లే సర్వే నంబర్ల వివరాలను కూడా వెల్లడించారు.

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రాజెక్టు కింద రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్, నల్గండ, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలోని 33 మండలా, 163 రెవెన్యూ గ్రామ పంచాయతీలను కవర్ చేయనుంది. ఈ ప్రాజెక్టు వల్ల ఆయా ప్రాంతాల్లోని భూములకు వి పెరగడంతో పాటు, రవాణా సౌకర్యా మెరుగుపడతాయని అధికారు భావిస్తున్నారు.

# కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- దేశవ్యాప్తంగా ఫీజు రియంబర్స్‌మెంట్ అమలయ్యేలా కృషి చేయాలి
- మాజీ సీఎం అఖిలేష్ యాదవ్‌తో తెలంగాణ బీసీ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ వేముల రామకృష్ణ



తెలంగాణ బ్యూరోప్రతినిధ్ది తెగు రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని దేశ వ్యాప్తంగా అమ చేసేలా కేంద్రం పై ఒత్తిడి పెంచాలని తెలంగాణ బీసీ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ సీఎం అఖిలేష్ యాదవ్‌తో భేటీ అయ్యారు. ఈ బేటీలో ఎంపీ అనిల్ కుమార్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా వేముల రామకృష్ణ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఎంతో మంది విద్యార్థు ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ ,ఎంసీఏ తదితర ఉన్నత విద్య చదువుకుంటున్నారని, ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా అమ చేస్తే పేద విద్యార్థల జీవితాల్లో వెగు నింపినట్లేనని అన్నారు. దీంతో వంద శాతం అక్షరాస్యతో.. అగ్ర దేశం గా భారతదేశం స్తుంది. దేశంలో పేదరికం పోతుందని రామకృష్ణ అన్నారు. పార్లమెంట్లో ప్రస్తావిస్తా అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి, కేంద్రం పై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.

# ఇదేనా మీ ప్రజా పాలన..?

- సంక్షేమ హాస్టళ్లో ఎందుకీ సంక్షోభం
- అద్దె కట్టరు..మెస్ బిల్లులు చెల్లించరు
- కనీసం కరెంటు బిల్లు కూడా చెల్లించలేని సర్కారు
- 9 నెలలుగా బి.సి హాస్టళ్ళ, గురుకులాల మెస్, అద్దె, కరెంట్ బిల్లు చెల్లించని ప్రభుత్వం
- మూసివేస్తామని హెచ్చరిస్తున్న హాస్టళ్ళ అధికారులు
- సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధ్ది ఇందిరమ్మ ప్రజా పాలనలో సంక్షేమ హాస్టళ్లలో ఎందుకీ సంక్షోభం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షు, రాజ్యసభ సభ్య ఆర్.కృష్ణయ్య ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9నెలలగా మెస్ బ్లి, 3 సంవత్సరాల హాస్టల్ భవనా అద్దె బ్లి, ఒక సంవత్సరం కరెంటు బ్లిల బకాయి చెల్లించకపోవడం దౌర్భాగ్యమని అన్నారు. దీంతోహాస్టళ్ళు నిర్వహణ భారంగా తయారైందని హాస్టల్ విద్యార్థులకు భోజనం పెట్టె పరిస్థితి లేదని 8రోజులలో చెల్లించకపోతే మూసివేస్తామని హాస్టల్ అధికారు అంటున్నారు. వెంటనే ఈ బకాయి చెల్లించడానికి బడ్జెట్ విడుదల చేయాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు – ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని బడ్జెటు విడుదల చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి ఈ క్రింది డిమాండ్లను తీసుకొని వెళ్లారు.

1. కూరగాయ, మాసం, గుడ్ల బ్లి గత పప్పు, నూనె, ఇతర నిత్యావసర వస్తువుల బ్లి గత 5 నెలగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయ, పప్పు, గుడ్లు తదితర వస్తువు సరఫరా చేసే కాంట్రాక్టుర్లు వ్యాపారస్తు హాస్టల్ అధికారు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువు సరఫరా నిలిపి వేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసి పరిస్థితి ఏర్పడింది.
2. దాదాపు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 3 సంవత్సరాల నుండి అద్దె చెల్లించడం లేదు.

వీపరీత జాప్యం మూలంగా అద్దె యజమాను భవనా ఖాళీ చేయమని బ్యాంకు రుణా ఎలా కట్టాలి అంటున్నారు. ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బ్లి పాస్ చేయాలి. కొందరు హాస్టల్ యాజమానుల అద్దె చెల్లించకపోతే ఖాళీ చేయమని బెదిరిస్తున్నారు..

3. హాస్టళ్ళ కరెంట్ బ్లి గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళకు కరెంటు కట్ చేస్తే విద్యార్థు ఎలా చదువుకుంటారు. ఇంజనీరింగ్ పరీక్ష ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష పలితాలపై యుంటుంది..
4. గత 4 సంవత్సరాల కాలేజీ పీజుల బకాయి 8వేల కోట్లు యున్నవి. విద్యార్థు తీవ్ర ఇబ్బందలకు గురువుతున్నారు. కావున వెంటనే చెల్లిందాలి.బకాయి ఇవ్వక పోవడం విద్యార్థు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు.

వారి చదువులపై ప్రభావం పడుతుంది. అందుకోసం వెంటనే బీసీ కాలేజీ హాస్టళ్ళ పెండింగ్ బ్లి చెల్లించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# నేడు రెండో విడత పంచాయతీ ఎన్నిక

## ఉప్పల్‌లో ప్రయాణికుల రద్దీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణాలో రెండో దశ పంచాయతీ ఎన్నిక నేటి ఆదివారం జరగనున్నాయి. ఓటు హక్కును విని యోగించుకొనేందుకు భాగ్యన గరంలో ఉంటున్న ప్రజ తమ స్వగ్రామాలకు బయదేరారు. ఈ క్రమంలోనే నగరంలోని జూబ్లీ బస్ స్టేషన్, ఉప్పల్ బస్ స్టాప్ వద్ద రద్దీ నెలకొంది. ఊళ్లకు వెళ్లే వారితో ఉప్పల్ ప్రాంతమంతా సందడిగా మారింది. దీంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. వాహనా నెమ్మదిగా కదుతున్నాయి. రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవా కాకుండా 3,911 పంచాయతీలకు సర్పంచు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది.




# 3 విడతల్లో ఏం చేద్దాం?

- పల్లెల్లో గెలుపు కోసం ప్రధానపార్టీల వ్యూహరచన
- రాబోయే ఎన్నికలకు ఈ గెలుపే కొండంత బలం
- అనుకూల, ప్రతికూల ఫలాలపై చర్చచేస్తున్న పార్టీ

హైదరాబాద్ : మొదటి విడత పల్లె పోరు ఫలితాలను మూడు ప్రధాన పార్టీవిశ్లేషించుకున్నాయి. మెరుగైన ఫలితాలను అందుకోవడానికి నూతన వ్యూహాలకు మరింత పదునుపెడుతున్నాయి. ఈ నెల 11వ తేదీన జరిగిన మొదటి విడతలో సర్పంచి స్థానాకైవసం చేసుకున్న తీరును చూసి తమ మద్దతుదారులను గెలిపించుకోవడంపై దృష్టి పెడుతున్నారు.

**ఫలితాలను బేరీజు వేసుకుంటున్న కాంగ్రెస్** : అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు లభించిన స్థానాల పరంగా కొంతమేరకు మాత్రమే సంతృప్తిగా ఉంది. ఎమ్మెల్యే, ఆ పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌తమ పార్టీలకు వచ్చిన మద్దతుకు అనుకూల, వ్యతిరేక ఫలాలను బేరీజు వేసుకుంటున్నారు. తొలి విడత ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు చెందినవారి గెపునకు దోహదపడిన కారణారెండో విడతలో కూడా నాయకులతో చర్చించి ఫలితాఖాతాలో వేసుకోవడానికి సూచనలిస్తున్నారు. మద్దతుదారుఎక్కడెక్కడ బలహీనంగా ఉన్నారో వివరాసేకరిస్తున్నారు. ఇదే సమయంలో గెలిచిన సీట్ల ఆధారంగా ద్వితీయ స్థానంలో బీఆర్ఎస్ కూడా ప్రత్యేకమైన దృష్టి సారిస్తుంది. రాబోయే ఎన్నికలకు ఈ గెపు బలం : ముమ్ముందు జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికలకు ఈ సర్పంచ్ ఎన్నికల్లో గెపు కొండంత బలాన్నిస్తుందనే ధీమాతో సీట్ల కోసం పట్టును పెంచుతున్నారు. గతంతో పోలిస్తే బీజేపీ మెరుగైన ఫలితాసాధించింది. దీంతో ఆ పార్టీలో కొత్త ఉత్సాహం నిండింది. ఇదే తరహాలో రెండు, మూడు విడతల్లో కూడా వీలైనన్నీ సీట్లను దక్కించుకోవడానికి ప్రయత్నాచేస్తున్నారు. బలమైన స్థానాలపైనే మద్దతు : ఏప గ్రామాల్లో పార్టీ మద్దతుదారుబలంగా ఉన్నారో గుర్తిస్తూ, ఆ పార్టీల నాయకుఎక్కువగా దృష్టి పెడుతున్నారు. అక్కడి అభ్యర్థుల బలా, బలహీనతగుర్తిస్తూ అవసరమైన సలహా, సూచనలిస్తున్నారు. గ్రామంలో పార్టీల మద్దతుదారుఎంత బలంగా ఉన్నారో గుర్తిస్తున్నారు. బలంగా, బలహీనతగా ఉన్న వారిని గుర్తిస్తూ అవసరమైన సలహా, సూచనఇస్తున్నారు. ప్రత్యర్థితో పోలిస్తే ప్రచారంలో ఎక్కడా తగ్గొద్దనే విషయాన్ని తెపుతున్నారు. ముంద రోజు పోల్ మేనేజ్‌మెంట్ విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశాఇస్తున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి ఆలోచన: గ్రామనుకున్న చోట ఓటర్లను తమ వైపుకు తిప్పుకోవడానికి ఎలాంటి ఆలోచనచేస్తే బాగుంటుందనే విషయాలను మూడు పార్టీల నేతనాయకులతో చర్చిస్తున్నారు. వారిని గెలిపించడానికి ప్రయోజనాఆకట్టుకునే విధంగా వివరించాలని సూచిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నేతఈ నెల 14,17 తేదీల్లో జరగనున్న రెండు, మూడు విడత ఎన్నికల్లో మెరుగైన విజయాసాధించడానికి అవసరమైన వ్యూహాలను పన్నుతున్నారు. తొలి విడత ఎన్నికల్లో ఫలితాఇలా : గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత ఫలితాల్లో సగానికి పైగా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. మొత్తం పోలింగ్ 84.28 శాతంగా నమోదయ్యింది. అందులో కాంగ్రెస్ మద్దతుదారు2,335 స్థానాల్లో గెపును ఖాతాలో వేసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థు1,168 స్థానాల్లో గెలిచారు. 538 చోట్ల స్వతంత్ర, ఇతరుగెొందారు. బీజేపీ అభ్యర్థు189 స్థానాల్లో జెండా ఎగురవేశారు.

# ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్

- బలవంతపు వసూళ్లు మానుకోవాలని స్పష్టం
- ఫిర్యాదులు పెరుగుతున్నాయని వెల్లడి
- మీ సంక్షేమం కోసం ప్రభుత్వం త్వరలోనే ఒక సమగ్రమైన విధానాన్ని (పాలసీ) తీసుకురానుంది
- ట్రాన్స్‌జెండర్లతో పోలీసుల ప్రత్యేక సమావేశంలో సీపీ సజ్జనార్



తెలంగాణ బ్యూరోప్రతినిధ్ది బలవంతంగా డబ్బు వసూ చేసేందుకు పాల్పడితే కఠిన చర్య తప్పవని ట్రాన్స్‌జెండర్లను సిపి సజ్జనార్ గట్టిగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్లపై ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు స్పందించారు. శుభకార్యాల పేరుతో ఇళ్లపై పడి యజమానులను వేధించడం సరికాదని, ఇలాంటి బలవంతపు వసూళ్లను సహించమని ఆయన తేల్చి చెప్పారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఎంతటివారినైనా జైకు పంపిస్తామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. అంతేకాకుండా, మీపై నమోదయ్యే కేసు మీ భవిష్యత్తును నాశనం చేస్తాయని గుర్తించుకోవాలని, అమాయక ప్రజలను ఇబ్బంది పెడితే శిక్ష తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, హైదరాబాద్ అమీర్‌పేట్ సెల్స్ ఆడిటోరియంలో 250 మందికి పైగా ట్రాన్స్‌జెండర్లతో పోలీసు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సిపి సజ్జనార్ ట్రాన్స్‌జెండర్ల సమస్యలను అడిగి తెుకున్నారు. ట్రాన్స్‌జెండర్ల మధ్య ఉన్న గ్రూపు తగాదా, ఆధిపత్య పోరు కారణంగా తరచుగా శాంతిభద్రతల సమస్య తలెత్తుతున్నాయని, దీనివల్ల ప్రాణ నష్టం కూడా జరుగుతోందని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం త్వరలోనే ఒక సమగ్రమైన విధానాన్ని (పాలసీ) తీసుకురానుందని ఆయన తెలియజేశారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ట్రాన్స్‌జెండర్లకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# నెల్లూరు రాజకీయాల్లో మారుతున్న సమీకరణ

- వైసీపీ నగర అధ్యక్షుడు టీడీపీలో చేరిక
- ఫలించిన నారాయణ మంత్రం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : న్లొరు నగర రాజకీయాల్లో వైసీపీకి పెద్ద షాక్ తగలింది, నగర వైసీపీ అధ్యక్షుడు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్‌గా కీలక బాధ్యతనిర్వహించిన బప్పల శ్రీనివాసుయాదవ్ టీడీపీలో చేరడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఒక పార్టీకి పట్టున్న నేత, ముఖ్యంగా నగర స్థాయి అధ్యక్షుడు పార్టీ వీడితే, అది కేవలం వ్యక్తిగత నిర్ణయం కాదని, పార్టీలో అంతర్గత విబేధాలకు సంకేతంగా భావిస్తారు. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం జరగబోయే కీలక సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం రాజకీయంగా మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పార్టీ మార్పు వెనుక ఉన్న టైమింగ్ రాజకీయ కోణంలో కీలకం. కార్పొరేషన్‌లో బలాబలాల లెక్కస్పష్టంగా మారుతున్న తరుణంలో, వరుసగా కార్పొరేటర్లు వైసీపీని వీడి టీడీపీ వైపు వెళ్లడం ఒక వ్యూహాత్మక పరిణామంగా మారింది. అభివృద్ధి పేరుతో తీసుకుంటున్న ఈ నిర్ణయా, వాస్తవానికి రాబోయే రాజకీయ భవిష్యత్తుపై కార్పొరేటర్ల అంచనాలను ప్రతిబింబిస్తున్నాయని రాజకీయ విశ్లేషకుచెబుతున్నారు. పార్టీ మారిన నేతచేస్తున్న వ్యాఖ్యకూడా రాజకీయంగా లెక్కచేయాల్సిన అంశమే. ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా, స్వచ్ఛందంగా అభివృద్ధి కోసం పార్టీ మారామని చెప్పడం ద్వారా, రాజకీయ లాభాల కోసమే పార్టీ మారారన్న విమర్శలను ముందుగానే తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కథనం తెగుదేశం పార్టీకి అనుకూలంగా మారుతోంది. మంత్రి నారాయణ అభివృద్ధి నాయకత్వాన్ని కేంద్రంగా చేసుకుని టీడీపీ తన రాజకీయ కథనాన్ని బలంగా నిర్మించుకుంటోంది. వైసీపీ పరిస్థితి మాత్రం మరింత సంక్లిష్టంగా మారుతోంది. మాజీ సీఎం జగన్ సమక్షంలో చేరిన కొందరు కార్పొరేటర్లు గంటల వ్యవధిలోనే తిరిగి టీడీపీలోకి వెళ్లడం పార్టీ వ్యవస్థలోని అయోమయాన్ని బయటపెట్టింది. మాజీ మంత్రి అనిల్ కుమార్ చేసిన ప్రయత్నాఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదన్న విమర్శసొంత పార్టీలోనే వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయిలో స్పష్టమైన దిశానిర్దేశం లేకపోవడం, నాయకత్వ లోపాఈ పరిస్థితికి కారణమన్న అభిప్రాయం బలపడుతోంది. ఇదే సమయంలో తెగుదేశం పార్టీ నగర రాజకీయాల్లో తన పునాది మళ్లీ బలపర్చుకుంటోంది. రాజకీయావేరు, అభివృద్ధి వేరు అనే వ్యూహంతో ముందుకెళ్తున్న మంత్రి నారాయణ, కార్పొరేటర్లను ఆకర్షించే కేంద్ర బిందువుగా మారారు. ప్రత్యక్షంగా రాజకీయ ఒత్తిడి లేకుండా, పరిస్థితుతమవైపు మళ్లేలా చూసే వ్యూహం టీడీపీకి లాభంగా మారుతోంది. మొత్తంగా న్లొరు నగరం ఇప్పుడు ఒక రాజకీయ ప్రయోగశాలలా మారింది. ఇక్కడ జరుగుతున్న పరిణామారాబోయే కాలంలో ఇతర పట్టణ



ప్రాంతాల రాజకీయాలకు కూడా దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. నగర రాజకీయాల్లో పార్టీ కంటే పాలన, అభివృద్ధి, భవిష్యత్తు భద్రతే ముఖ్యమ వుతున్న సంకేతా స్పష్టంగా కనిపిస్తున్నాయి. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ఫలితం ఏదైనా కావొచ్చు, కానీ న్లొరు రాజకీయాల్లో మొదలైన ఈ మార్పు మాత్రం దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

# సినిమా

## మన శంకరవరప్రసాద్ లో వెంకీమామ



మెగాస్టార్ చిరంజీవి మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఃమన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ&ఁన్ లో నిర్మ సాహు గారపాటి, సుష్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ప్రమోషన్స్ ఇప్పటికే హై గేర్‌లో వున్నాయి. రెండు పాటలు చార్ట్‌బస్టర్స్ గా నిలిచాయి. వెంకటేష్ కు పుట్టోజు శుభాకాంక్షలు తెలియజేస్తిస్ సినిమా నుంచి ఆయన ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ప్రతేఁకంగా రూపొందించిన వీడియో ద్వారా ఈ అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఆ వీడియోలో సినిమా మొత్తం టీమ్ వెంకటేష్‌కు పుట్టోజు శుభాకాంక్షలు తెలుపుతూ కనిపించారు. చివర్లో ఆయన ఫస్ట్ లుక్ రివిల్ కావడం హైలైట్‌గా నిలుస్తుంది. ఫస్ట్ లుక్‌లో వెంకటేష్ తన దైన చరిస్మాతో ముందుకు నడుస్తూ కనిపించారు. మోడరన్ దుస్తుల్లో ఆయన స్టైల్ ఆకట్టుకుంటుంది. డార్క్ షర్ట్‌పై ప్ఁన్ ఉన్న బ్లూ జాకెట్, వైట్ ట్రౌస్‌తో ఆయన లుక్ అదిరిపోయింది. సన్‌గ్లాసెస్, క్లీగా డిఫైన్ అయిన లుక్ ఆయన పాత్రలోని కూల్‌నెస్, కాన్ఫిడెన్స్‌ను ప్రజెంట్ చేస్తోంది. ఈ ఫ్రేమ్‌ను మరింత ఎలివేట్ చేసేది బాఁక్‌డ్రాప్. వెనక భాగంలో నిలిచిన హెలికాప్టర్, ఆయన వెంట కదులుతున్న సెకూఁరిటీ సిబ్బంది.. ఇవన్నీ కలిసి వెంకటేష్ పాత్ర ఎంతటి ప్రభావవంతమైన స్థాయిలో ఉంటుందో తెలియజేస్తున్నాయి. వెంకటేష్‌తో విజయవంతమైన చిత్రాలు అందించిన దర్శకుడు అనిల్ రావిపూడి, ఈసారి కూడా వెంకీ మార్క్ ని హైలైట్ చేసేలా, కొత్తదనం ఉన్న పాత్రను డిజైన్ చేశారు.

## వృషభ నుంచి అప్పా సాంగ్

కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం వృషభ తాజాగా ఈ చిత్రం నుంచి అప్పా..అనే సాంగ్‌న్ విడుదల చేశారు. తండ్రొడుకుల మధు ఉండే పవిత్రమైన, గొప్ప అనుబంధాన్నితెలియజేసే ఈ పాట సినిమాకు ఆత్మ, వెన్నెముక లాంటిది. దీంతో సినిమా ప్రమోషన్స్‌కు ఎమోషనల్ స్టార్ట్ దొరికినట్టయిఁంది. సామ్ సి.ఎస్ సంగీతం అంది స్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను హిందీ, కన్నడ, తెలుగులో విజయ్ ప్రకాష్.. మలయాళంలో మధు బాలకృష్ణన్ పాడగా, సాహిత్యాన్ని మలయాళంలో వినాయక్ శశికుమార్, తెలుగులో కళాఁణ్ చక్రవర్తిరిపురనేని, హిందీలో కార్తీక్ ఖుష్, కన్నడలో నాగార్జున శర్మ అందించారు. ప్రతి రైటర్ తన పాటలో తమ వృషభ మిక్స్ చేసి ఎమోషనల్ టచ్ ఉం డేలా చూసుకున్నారు. వృషభ మూవీలోని పాటలు టి సిరీస్ ద్వారా విడుదలవు తున్నాయి. ఈ సినిమా సంగీత ప్రయాణం ముందుగా అప్పా పాటతో మొద లైంది. డిసెంబర్ 25న ప్రపంచ వాఁప్తంగా విడుదలవుతోన్న ఈ మూవీని నంద కిషోర్ తెరకెక్కిస్తున్నాడు. ఈ ఏడాది ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా థియేట ర్స్‌లో చూడాలనుకుంటున్న సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ మూవీస్లో వృషభ ఒకటి. అన్నీ మాధ్యమాల్లో వృషభ ఫస్ట్ వీడియో సాంగ్ అప్ప.. హృదయాన్ని హత్తుకునేలా తండ్రొడుకుల బంధాన్నెలియజేసే పాట, సినిమాకు ఆత్మలాంటి పాట ఇది.. అని రిలీజ్ చేశారు మేకర్స్. మోహన్ లాల్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో సమర్జిత్ లంకేష్, రాగిణి ద్వివేది, నయన్ సారిక, అజయ్, నేహా సక్సేనా, గరుడ రామ్, వినయ్ వర్మ, అలీ, అయప్ప పి.శర్మ, కిషోర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి రసూల్ పూకుట్ట్ డిజైన్ చేశారను. ఎస్‌ఆర్‌కె జనార్ధన్ మహర్షి, కార్తీక్ డైలాగ్స్ రాశారు. పీటర్ హెయిన్స్, సంట్ సిల్వ, గణేష్, నిఖిల్ పవర్ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేశారు.





## దండోరా టైటిల్ సాంగ్

సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజల బాధలను తెలియజేసేలా సాగే ఈ పాట చాలా ఎమోషనల్‌గా, హార్ట్ టచింగ్‌గా ఉంది. తరాలు మారుతున్నాయి. చంద్రుడిపైకి మనిషి అడుగు పెట్టిన ఎన్నో ఏళ్లవుతుంది. అయినా కూడా ఈ అసమానతలు మాత్రం తగ్గటం లేదనేది ఈ పాటలోని భావం. వైవిధఁమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్‌బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రం నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ అప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం దండోరా. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమవుతోంది. అగ్ర వర్ణిందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లేసుకున్నా, అగ్ర వర్ణ ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథఁంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. టీజర్తో దర్శకుడు బలమైన అంశాన్నెప్పాలనకుంటున్నే విషయం తెలుస్తుంది.

## డిసెంబర్ 25న బ్యాడ్ గాళ్స్

ప్రశ్విత ఎంటర్‌టైన్మెంట్ నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్వ్ క్రియేషన్స్ బ్యానర్‌పై అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారాగణంతో 30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్ చిత్రం బ్యాడ్ గాళ్స్. ఃకానీ చాలా మంచోళ్లుః అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మ. అయితే ఈ చిత్రం క్రిస్మస్ పండుగ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా... ఈ చిత్ర దర్శకుడు ఫణి ప్రదీప్ ధూళిపూడి మాట్లా డుతూ మా బ్యాడ్ గాళ్స్ పూర్తి ఎంటర్ చిత్రం. జాతి రత్నాలు, మ్యాడ్ లాంటి హిలేరియస్ చిత్రాలు అమ్మాయిలు చేస్తే ఎలా ఉంటుందో అలాంటి చిత్రం మా బ్యాడ్ గాళ్స్. సినిమా చాలా బాగా వచ్చింది. అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను. మా చిత్రాన్ని క్రిస్మస్ పండుగ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నాం. ఇది మంచి ఎంటర్ చిత్రం. అనూప్‌రూబెన్స్‌గారు మంచి సంగీతం అందించగా ఆస్కార్ చంద్రబోస్‌గారు అని పాటలకు లిరిక్స్ అందించారు. పాటలు చాలా బాగా వచ్చాయి. ఇటీవల విడుదల అయినా ఃఇలా చూసుకుంటానే పాటకు మంచి ఆదరణ లభిం చింది, యూట్యూబ్‌లో 6 మిలియన్ వ్యూస్‌తో దుసుకుపోతుంది. అలాగే ఇటీవల విడుదల అయినా బాడ్ గర్ల్స్ టైటిల్ సాంగ్ కి మంచి ఆదరణ లభిస్తుంది. మిగతా పాటలు మరియు టీజర్, ట్రీట్ త్వరలో విడుదల చేస్తాం. డిసెంబర్ 25న విడుదల అవుతుంది తప్పక చూడండి అని తెలిపారు.



## రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనది

రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్ట్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనది అని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎన్టీ రామారావు గారు పేరు ఎప్పటికీ నిలిచిపోతుందని, పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి పేర్కొన్నారు. ఆడియో రూపంలో రూపొందించిన 1984 ఆగస్టు పరిరక్షణోద్యమం సజీవ చరిత్ర పుస్తకాన్ని డిసెంబర్ 13 హైదరాబాద్ ఎఫ్ఎన్‌సిసి లో నిర్వహించిన కార్యక్రమంలో పేర్కొన్నపురందేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆడియో ని ఆవిష్కరించారు. ఎన్ట్ విగ్రహానికి పూలమాలలు వేసి మా తెలుగు తల్లికి గీతాలాపన జరిగింది. జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీడీ జనార్దన్ చైర్మన్ గా ఉన్న ఎన్ట్ లిటరేచర్ కమిటీ రూపొందించిన సజీవ చరిత్ర పుస్తకం ఆడియో రూపం విడుదల కారఁక్రమం జరిగింది. ఇందులో సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి మోత్కలి నర్సులు, శ్రీ నందమూరి రామకృష్ణ, సినీ నిర్మాత కె ఎస్ రామారావు, బొల్లినేని క్రిష్ణయ్య, చైతన్య రాజు, పుస్తక రచయిత విక్రమ్ పూల, ఆడియో పుస్తకానికి గాత్రధారణ చేసిన శ్రీమతి గాయత్రి, ఎన్ట్ లిటరేచర్ కమిటీ సభ్యులు రామ్మోహన్‌రావు, గుమ్మడి గోపాలకృష్ణ, మండవ సతీష్, మధుసూదనరాజు, కృష్ణ, ప్రొఫెసర్ వెంకట్, పర్వతనేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వైఫ్ చిత్ర టైటిల్ లాంచ్



అధిరా టాకీస్ బ్యానర్‌పై 100కు పైగా సినిమాలకు పని చేసిన సినిటారియ మీడియా వర్క్స్ సపోర్టుతో శ్రీనివాస్ (బుజ్జి) దర్శకత్వంలో నరేన్ తేజ్, సుహాన జంటగా నటిస్తూ మురళీకృష్ణ వర్మ సినిమాటోగ్రగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వైఫ్. సత్య కాశ్యప్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి నందమూరి హరి ఎడిటింగ్ చేశారు. ప్రముఖ దర్శకుల ఆధ్వర్యంలో వైఫ్ చిత్ర టైటిల్, ఫస్ట్ లుక్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ... వైఫ్ చిత్ర టైటిల్, ఫస్ట్ లుక్ లాంచ్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన చిత్ర బృందం వాడికి నా ధన్యవాదాలు. ఇప్పటికే మీడియా వారి సపోర్ట్ చూస్తే సినిమా మంచి విజయం సాధిస్తుందని అర్థమవుతుంది. ఈ చిత్రానికి సపోర్ట్‌గా నిలిచిన సినిటారియ మీడియా వర్క్స్ వెంకట గారు సినిమాకు మరింత బలాన్ని అందిస్తారు. మ్యూజిక్ పరంగా కూడా మంచి సపోర్టు లభిస్తుంది. అటు భర్తకు ఇటు కుటుంబానికి బలంగా, పునాదిలా నిలబడే వైఫ్ టైటిల్ ఈ సినిమాకు మరింత బలాన్నేకూరుస్తుంది. ఈ సినిమాకు పని చేసిన అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీనివాస్(బుజ్జి) మాటా్లడుతూ... నా తల్లిదండ్రులకు, నా ఇష్టం దర్శకుడు రాంగోపాల్ వర్మగారికి, అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం. ఈ సినిమా ఇప్పటికే ఒక షెడ్యూల్ పూర్తేసుకుందాము. ఈ చిత్రం క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్లో రాబోతుంది. ఈ చిత్రం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. త్వరలో మరొక మొదలు పెట్టబోతున్నాము. మీడియా వారంతా మా సినిమాకు సపోర్ట్ చేసిన కోరుకుంటున్నాను.

## ఘనంగా మ్యూజిక్ మూవ్ మెంట్స్



తల్లాడ సాయికృష్ణ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా మ్యూజిక్ మూవ్ మెంట్స్ (మీరు అనుకున్నది కాదు). ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు కె.దశరథ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని రీ అన్నపూర్ణ క్రియేషన్స్, శ్రీ లక్ష్మి శ్రీనివాస ఫిలిమ్స్ బ&ఁన్ పై తల్లాడ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. వెంకట్ దుగ్గిరెడ్డి సహ నిర్మాత. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న మ్యూజిక్ మూవ్ మెంట్స్ (మీరు అనుకున్నది కాదు) సినిమా టైటిల్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో, దర్శకుడు తల్లాడ సాయికృష్ణ మాట్లాడుతూ – సాయిబాబా ఆశీస్సులు ఇస్తున్న ఫొటో ఒకటి మా ఇంట్లోరిడ్జ్ మీద ఉంది. ఆ ఫొటో చూసిన ఇన్స్పిరేషన్‌తో మ్యాజిక్ మూవ్ మెంట్స్ (మీరు అనుకున్నది కాదు) సినిమా స్క్రిప్ట్ మొదలైంది. ఈ సినిమా ప్రారంభించేప్పటికి మా దగ్గర డబ్బులు లేవు. కానీ సినిమా చేయాలి, చేస్తే నమ్మకం పట్టుదల ఉన్నాయి. ఆ టైమ్‌లో మా వెంకట్ దుగ్గిరెడ్డి అన్న, తల్లాడ శ్రీనివాస్ గారు ముందుకొచ్చారు. వీరిద్దరితో పాటు నన్ను ఎప్పుడూ సపోర్ట్ చేసే దశరథ్ సమర్పకులుగా ఉండేందుకు అంగీకరించారు. ఈ సినిమా పోస్టర్ మీద ఒక సాయిబాబా ఉంటే మరో సాయిబాబాలా నాకు తన బ్లెస్సింగ్స్ ఇచ్చారు దశరథ్ గారు. ఈ సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో తమ సహకారం అందించారు. నేను గతంలో మిస్టరీ అనే మూవీ చేశాను. ఆ తర్వాత సోషల్ మీడియా ప్రమోషన్స్ చేశాను.

## డి.వి.ఎస్ రాజు 97వ జయంతి

తెలుగు సినిమాకు అపారమైన సేవలందించిన డి.వి.ఎస్. రాజు. ఈరోజు డిసెంబర్ 13 డి.వి.ఎస్ రాజు 97వ జయంతి జరువుకున్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని ఎఫ్.డి.సి అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించడంలోను, రిచర్డ్ అటెన్ బరో నిర్మించిన ఆస్కార్ అవార్డు సినిమా గాంధీ లాభాల్లో కొంత భాగాన్ని ఎన్.ఎఫ్.డి.సి అధఁక్షుడుగా భారతీయ కార్మికుల నిధిని ఏర్పాటు చెయఁడంలోను రాజుగారు కీలకమైన భూమిక పోషించారు. రాజుగా గారు సినిమా నిర్మాణం చేస్తూనే సినిమా రంగ సంస్థలను బలోపేతం చెయఁడంలో విశేషమైన కృషి చేశారు. 1950లో మహానటుడు ఎన్.టి.రామారావుగారితో పరిచయం రాజుగారి జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది. రాజు గారిని తన భాగస్వామిగా చేసుకొని నేషనల్ ఆర్ట్ థియేటర్ సంస్థలో ఎన్.టి.ఆర్ ఎన్నో గొప్ప చిత్రు నిర్మించారు. 1960లో రాజుగారు డి.వి.ఎస్ ప్రషన్స్ సంస్థను ప్రారంభించారు. అయినా రాజుగారితో రామారావుగారి మైత్రీ బంధం కొనసాగింది. చైనా యుద్ధం, రాయలసీమ కరువు, దివిసీమ ఉప్పెన లాంటి విపత్తులు సంభవించినప్పుడు ఎన్.టి.రామారావు నాయకత్వంలో ప్రజలకు అండగా నిలబడే కార్యక్రమాలను రాజు గారే సమన్వయము చేసేవారు. 1983లో రామారావు ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టిన తరువాత రాజుగారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థకు అధ్యక్షుడుగా నియమించారు. తెలుగు సినిమాను హైదరాబాద్ తీసుకురావడంలో, 1986 లో ఫిల్మోత్సవ్ కోసం పబ్లిక్ గార్డెన్ లో 90 రోజుల్లో లలిత కళాతోరణం నిర్మాణం కావడంలో, అంతర్జాతీయ చలన చిత్రోత్సవాన్ని చారిత్రాత్మకంగా నిర్వహించడంలో రాజు గారి పాత్ర అనన్య సామాన్యము.



## కిల్లర్ ఫేమ్ జ్యోతిఅపూర్వ విచిత్ర

సిస్ ఫిలిమ్స్ బ్యానర్‌పై జోఁతిఅపూర్వ ప్రధాన పాత్రలో రవి రావణ్ రుద్ర, శ్రేయ తివారి హీరో హీరోయిన్‌గా బేబి శ్రీ హర్షిణి, మీనావాసు ప్రత్యేక పాత్రలో సైఫుద్దీన్ మాలిక్ నిర్మాణ దర్శకత్వంలో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం విచిర త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండి తల్లూతుళ్ళ సెంటి మెంట్ హృదయాలను హత్తుకునే కథ కథనంతో చక్కటి ఫ్యామిలీ ఎంటర్ తెరకెక్కిన ఁవిచిత్రఁ ఇటీవలే సెన్సర్ పనులు పూర్తేసుకొని విడుదలకి సిద్ధమవుతుంది.

ఈ సందర్భంగా ఈ చిత్రం దర్శక నిర్మాత సైఫుద్దీన్ మాలిక్ మాట్లాడుతూ ఒక ఆత్మైన ఒక తల్లూ తుళ్ళ సెంటిమెంట్‌తో రూపొందిన చిత్రం విచిత్ర ప్రతి కుటుంబం తల్లేరేమ, త్యాగం, బంధం గురించి ఆలోచించేలా చేసే హృదయాన్ని తాకే చిత్రం విచిత్ర ఈ చిత్రాన్ని 2026 కొత్త సంవత్సరం లో విడుదలకి సిద్ధం చేస్తున్నాం అలాగే మ్యూజిక్ డైరెక్టర్ నిజాని అంజన్ ఇచ్చిన పాటలు ప్రతి ఒక్కరికి ఆకట్టుకుంటాయి ముఖ్యంగా తల్లెంటిమెంట్ చిత్ర పాడిన సాంగ్ ఐటమ్ సాంగ్ ప్రత్యేక ఆకర్షనగా నిలుస్తాయి అని దర్శకనిర్మాత సైఫుద్దీన్ మాలిక్ తెలిపారు.



## నాగార్జున గీతాంజలి మళ్ళీ థియేటర్స్ లో...

బాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజస్ బ్యానర్‌పై శ్రీమతి సి.పద్మజ నిర్మించిన గీతాంజలి 1989 చిత్రం యొక్క వరల్డ్ వైడ్ (చెన్నై మినహాయించి) రీ-రిలీజ్ హక్కులని శ్రీ పద్మినీ సినిమాస్ అధినేత శ్రూర్లె శివప్రసాద్ గారు గతంలో పొంది వున్నారు. మణిరత్నం గారు దర్శకత్వం వహించి అక్కినేని నాగార్జున గిరిజ షట్టర్ విజయకుమార్ గార్లు నటించిన ఈ చిత్రం యొక్క 4కె డిజిటల్ కార్యక్రమాలను అత్యున్నత ప్రామాణికాలతో నిర్వహించి త్వరలో రీ-రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ అద్భుతమైన చిత్రాన్ని ఎంతో ప్రేక్షకులు ఆదరిస్తి మనస్ఫూర్తిగా నమ్ముతున్నాము. శ్రీ పద్మినీ సినిమాస్ అధినేత శ్రూర్లె శివప్రసాద్ గారు మాట్లాడుతూ...ఈ చిత్రం నాకు ఎంతో ఇష్టమైనది. అందుకని ఈ గీతాంజలి యొక్క రీ-రిలీజ్ హక్కులను పొందడం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



## ఛాంపియన్ సాంగ్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం ఆనందాన్ని ఇచ్చింది-మిక్కీ మేయర్

ఆకట్టుకునే కథలను అందించడంలో స్వప్న సినిమాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. వారి అప్ కమింగ్ మూవీ ఛాంపియన్ ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మూఁజిక్ డైరెక్టర్ మిక్కీ మేయర్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**ఛాంపియన్ ప్రీ ఇండిపెండెన్స్ టైం లో జరిగే కథ.. ఇలాంటి సినిమాకి మూఁజిక్ చేయడం ఎలా అనిపించింది?**

ఇండిపెండెన్స్ సమయంలో జరిగే కథలు ఇప్పుడు వరకు చాలానే వచ్చాయి. ఆ చిత్రాల్లో్రిటీషర్స్‌తో జరిగిన పోరాటాన్నూపించడం జరిగింది. కానీ ఛాంపియన్ చాలా ప్రత్యేఁనది. ఇందులో ఎక్కువగా నిజాం బ్యాక్ డ్రాప్ ఉంటుంది. నిజాం కాలంలో గ్రామాలు, ప్రజలు, ఎమోషన్స్‌ని చాలా విభిన్నంగా చూపించడం జరిగింది. పీరియడ్ సినిమాలు చేయడం నాకు చాలా ఇష్టం. ఎందుకంటే ఒక టైం నుంచి మరో టైం లోకి వెళ్లి ఒక కాలాన్నూడడమనేది ఎప్పుడూ ఆసక్తికరంగా ఉంటుంది. మహానటి సినిమా కూడా అలాంటి అనుభూతిని ఇచ్చిన సినిమానే. ఛాంపియన్ మ్యూజిక్ విషయానికి వచ్చేసరికి తెలంగాణ జానపదంతో పాటు వెస్ట్రన్ మ్యూజిక్ ని మిళితం చేసి ఒక జానెర్ క్రియేట్ చేసే అవకాశం ఈ కథ కల్పించింది. ఇలాంటి మ్యూజిక్ క్రియేట్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. ఇందులో ఎమోషన్స్ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతాయి

**డైరెక్టర్ ప్రదీప్‌గారు ఈ కథ చెప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?**

డైరెక్టర్ ప్రదీప్ ఈ కథని నాకు ఫోన్‌లో చెప్పారు. అయినా కథ చెప్పుడే నాకు చాలా నచ్చింది. ఖచ్చితంగా ఈ సినిమా చాలా ప్రత్యేకంగా ఉండబోతుంది అనిపించింది. ఈ కథ ఐడియా చాలా యూనిక్‌గా ఉంటుంది. మీరు సినిమా చూసిన తర్వాత ఇలాంటి ఐడియాతో ఇప్పటివరకు ఎవరు సినిమా చేయలేదు అనిపిస్తుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044